


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 20, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-

## రాజస్థాన్‌లో పవర్ మళ్లీ కాంగ్రెస్ దే



ప్రధాని మోదీ ఎంత ప్రయత్నించినా రాజస్థాన్‌లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. శనివారం భరత్‌పూర్ జిల్లా వీర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ తన ఫ్రెండ్స్ ప్రయోజనాల కోసమే పనిచేస్తుందన్నారు. "పేదల కోసం ఏదైనా చేస్తే ఉచితాలు అంటూ మోదీ గగ్గోలు పెడతారు. కానీ ఆయన మాత్రం సంపన్నులకు రూ.15 లక్షల కోట్ల రుణాలను

వివరాలు 2లో..

## ఉత్తరప్రదేశ్ లో హలాల్ ఉత్పత్తులపై బ్యాన్




ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హలాల్ సర్టిఫికేషన్ తో కూడిన ఆహార పదార్థాలు, మెడిసిన్స్, కాస్మోటిక్స్ తదితర ఐటమ్స్ నిల్వ, ఉత్పత్తి, పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. కొన్ని సంస్థలు నకిలీ డాక్యుమెంట్స్ తో హలాల్ సర్టిఫై ఉత్పత్తులను అమ్ముతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిషేధం విధించామని అధికారులు చెప్పారు.

వివరాలు 2లో..



### ఓటమిని కొని తెచ్చుకుంటున్న

# కూసుకుంట్ల?



**క్యాడర్ ను కలుపుకపోవడంలో ఆయన విఫలమవుతున్నారా ??**

**సంస్థాగతంగా పార్టీ ఎంతో బలోపేతం... అయినా నాయకుడిగా ముందుండి క్యాడర్ ను నడిపించలేకపోతున్న కూసుకుంట్ల? ఒకవైపు పార్టీ వీడిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు...**

**మరొకవైపు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు స్రవంతి చేరిక**

**ఎన్నికల ఇన్చార్జిలుగా ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీఠ వేశారన్న విమర్శలు**

**బీఎస్పీ అభ్యర్థి శంకరాచారి నామినేషన్ ఉపసంహరణ వెనుక బీఆర్ఎస్ హస్తం ??,**

**ఒకవేళ ఈ ఆరోపణలు నిజమే అయితే ఈ ఎత్తుగడ ఫలించేనా??**

( వార్త మిర్రర్ - సంస్తాన్ నారాయణపూర్ )

మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అధికార బీఆర్ఎస్ పార్టీ సంస్థాగతంగా బాహుబలి వంటి క్యాడర్ ను కలిగి ఉంది. ఏ గ్రామంలో చూసినా పటిష్టమైన కార్యకర్తల బలగం కలిగి ఉన్న, ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు

అవకాశాలు అంతంత మాత్రంగానే కనిపిస్తున్నాయి. ఒకవైపు పార్టీ క్యాడర్, మరొకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు వెరసి ఎటు చూసినా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలి. కానీ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు వాకిట తడబడుతున్నట్లుగా కనిపిస్తోంది. కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్లుగా... రేపు ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటమిపాలైతే దానికి ఆయన స్వయం కృతాపరాధమే కారణమవుతుంది. పటిష్టమైన పార్టీ యంత్రాంగం కలిగి ఉన్నప్పటికీ, ఆ యంత్రాంగాన్ని సమన్వయం చేసి... ఏకోన్ముఖంగా ముందుకు నడిపించడంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలోని పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు కూసుకుంట్లపై తిరుగుబాటు ఎగురవేసి, కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వీరిని పార్టీ వీడకుండా కట్టడి చేయడంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్న విమర్శలున్నాయి. ఒకవైపు పార్టీ అధినేత కెసిఆర్, పార్టీలో అందరినీ సమన్వయం చేసుకుంటూ కలుపుకు వెళ్లాలని చెప్పినప్పటికీ, ఆ మాటలేవీ కూసుకుంట్ల చెవికెక్కినట్లు లేదని సొంత పార్టీ నేతలే అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలోని స్థానిక సంస్థల ప్రతినిధులు పక్క పార్టీలో చేరడం వల్ల ఎంతో కొంత ఓటు బ్యాంకు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని వారంటున్నారు. సొంత పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ గూటికి చేరితే, ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతి తమ పార్టీలో చేరింది కదా అని కొంతమంది జబ్బలను చేర్చుకుంటున్నారు. కానీ ఇక్కడే ఒక విషయాన్ని వారు గ్రహించడంలేదు. పాల్వాయి స్రవంతి వెంట కాంగ్రెస్ ను వీడి వచ్చిన వారి సంఖ్య చాలా పరిమితం. దానికి తోడు ఆమె పెద్దగా కాంగ్రెస్ ఓటు బ్యాంకు ను ప్రభావితం కూడా చేసే అవకాశాలు లేవని స్థానికులు అంటున్నారు. అదే స్థానిక సంస్థల ప్రతినిధుల విషయానికొస్తే ఎక్కడికక్కడగా వారు ఎంతో కొంత టిఆర్ఎస్ ఓటు బ్యాంకును కాంగ్రెస్ వైపు మళ్లించడంలో సక్సెస్ అవుతారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఇన్చార్జులుగా తన సొంత సామాజిక వర్గానికే పెద్ద పీట వేశారని, సంస్థాన్ నారాయణపురం వంటి మేజర్ గ్రామపంచాయతీ బీసీ సర్పంచ్ కూడా విస్మరించారన్న విమర్శను కూసుకుంట్ల మూటగట్టుకున్నారు. ఇకపోతే బిఎస్పి అభ్యర్థి శంకరాచారి నామినేషన్ ఉపసంహరణ వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇది ఎంత మేరకు ఆ పార్టీకి లాబిస్తుందన్నది అంచనా వేయడం కొంచెం కష్టమే. సీరియల్ నెంబర్లో మొదట తన గుర్తు ఉండే విధంగా చూసుకోవడానికి బీఎస్పీ అభ్యర్థిని బరిలో నుంచి బీఆర్ఎస్ నేతలు లోపాయ కారి ఒప్పందాన్ని కుదుర్చుకొని తప్పించారంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులు, వృద్ధులకు ఈవీయంలో గుర్తును వెతుక్కునే పని పెట్టకుండా ఈ జాగ్రత్తలను తీసుకున్నట్లుగా తెలుస్తోంది. వృద్ధాప్య పింఛన్లు పొందిన వృద్ధులు, రైతు బంధు పొందిన అన్నదాతల ఓట్ల కోసమే ఈ ఎత్తుగడ వేశారంటున్నారు. ఒకవేళ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధిస్తే, ఒక విధంగా ఈ ఎత్తుగడ ఫలించినట్టే... లేకపోతే లేనట్టే!. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో పటిష్టమైన కార్యకర్తల బలగం కలిగిన బీ ఆర్ ఎస్ అభ్యర్థికి వెన్నుదన్నుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నప్పటికీ, విజయ అవకాశాల కోసం తీవ్రంగా శ్రమించాల్సిన అవసరం ఏర్పడడం దురదృష్టకరం. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి ఎవరైనా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సునాయాసంగా విజయం సాధించాలి... కానీ ఆయన గెలుపు అవకాశాల ముందు తడబడుతున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటన్నింటిపై వార్తా మిర్రర్ డిజిటల్ దినపత్రిక రేపటి సంచికలో సమగ్రమైన విశ్లేషణాత్మక కథనం అందిస్తాం.

**కూసుకుంట్లపై పార్టీ క్యాడర్లో వ్యతిరేకత ఎందుకు?**

**ఆయన పైనున్న భూ కబ్జాలు... అవినీతి ఆరోపణల్లో నిజం ఎంత??**

**పార్టీలో ఉంటూనే కొంతమంది కూసుకుంట్లకు వెన్నుపోటు పొడుస్తున్నారా???**

**రేపటి వార్త మిర్రర్ దినపత్రికలో చదవండి**

## ఆర్థిక నిపుణులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి.. గాడిలో పెట్టాము

- ఇందిరమ్మ రాజ్యం తేవాలని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం
- బీఆర్ఎస్ వచ్చాక పాలమూరులో మారిన పరిస్థితుల్ని గమనించాలన్న కేసీఆర్
- ప్రజాస్వామ్యంలో గూండాలు, ఫ్యాక్షనిస్టులు, రౌడీలు గెలవకూడదన్న ముఖ్యమంత్రి



ఆర్థిక నిపుణులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి గాడిలో పెట్టామని సీఎం కేసీఆర్ చెప్పారు. తెలంగాణ ఐటీ రంగం అద్భుతంగా ముందుకెళ్తోందన్నారు. రైతుబంధు కచ్చితంగా ఉండటమే కాదు.. రూ. 16 వేలు పెరుగుతుందని తెలిపారు. ధరణి తీసి బంగాళకాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. మరి ధరణి తీసేస్తే రైతుబంధు ఎలా ఇస్తారని కేసీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుండా.. బీఆర్ఎస్ పార్టీని చీల్చే ప్రయత్నం చేసిందని కేసీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మోసపోతే.. ఐదేండ్లు గోసపడతామని కేసీఆర్ అన్నారు. రైతులకు రైతుబంధు, 24 గంటల కరెంట్ వద్దా అని కేసీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి 24 గంటల కరెంట్ వేస్ట్ అంటున్నాడు.. మరి 3గంటల కరెంట్ తో ఎన్ని పంటలు పండుతాయని ప్రశ్నించారు. రైతులకు 10%న్రా% మోటారు ఎవరు కొనిస్తారని నిలదీశారు. కాంగ్రెస్ మళ్లీ పాత విధానమే తెస్తుందని చెప్పారు. తెలంగాణ బాగుండాలంటే మళ్లీ బీఆర్ఎస్ ని గెలిపించాలని కేసీఆర్ కోరారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు.

## అన్ని నియోజకవర్గాల్లో ఓసీ గురుకులాల ఏర్పాటు

- కేసీఆర్ రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు వెల్లడి
- గురుకులాల్లో ప్రస్తుతం ఆరు లక్షలమంది చదువుతున్నారన్న హరీశ్ రావు
- గురుకులాల్లో చదివిన వారు 6,652 మంది దేశ,విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నట్లు వెల్లడి



బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఓసీ గురుకులాలు ఏర్పాటు చేస్తామని, ఈ మేరకు సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో ప్రకటించారని మంత్రి హరీశ్ రావు చెప్పారు. సిద్దిపేటలో రాష్ట్ర గురుకులాల

వివరాలు 2లో..



భారత గడ్డపై జరిగిన వరల్డ్ కప్ ను పాట్ కమిన్స్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా జట్టు ఎగరేసుకెళ్లింది. అలా ఇలా కాదు... టోర్నీలో తొలి రెండు మ్యాచ్ ల్లో ఓడిపోయి, ఆ తర్వాత వరుస విజయాలు సాధించి, ఆఫ్ఘన్ వంటి జట్టుపై అద్భుత రీతిలో పోరాడి, సెమీస్ లో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి ఫైనల్ చేరిన ఆసీస్ జట్టు... ఫైనల్లో ఆతిథ్య టీమిండియాను ఓడించి సగర్వంగా వరల్డ్ కప్ ను ఒడిసిపట్టింది. ఇవాళ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కంగారూలు ఆల్ రౌండ్ ప్రదర్శన కనబరిచి 6 వికెట్లతో తేడాతో ఘనవిజయం సాధించారు. తొలుత టీమిండియాను

వివరాలు 2లో..

## దళిత ముఖ్యమంత్రిపై ప్రకటన చేస్తావా? లేదా, ఎన్నికల కోసం డ్రామాలని ఒప్పుకుంటావా?



- కేసీఆర్ నోట మళ్లీ దళిత ముఖ్యమంత్రి మాట వచ్చిందని, ఇది కొత్త కుట్రకు నిదర్శనమన్న షర్మిల
- దళిత వ్యక్తి పక్కన కూర్చుంటే పక్కకు నెట్టిన నీచ సంస్కృతి కేసీఅర్‌ది అని మండిపాటు
- అవసరం వచ్చినప్పుడు దళిత సీఎం అంటే నమ్మే రోజులు లేవన్న షర్మిల

వివరాలు 2లో..



## కెఎల్ఆర్ ను బారి మెజారిటీ తో గెలిపించండి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 19 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా రామకృష్ణ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ మరియు శ్రీ కృష్ణ కాలనీ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని కోరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్,తలాటి రమేష్ భూపాల్ రెడ్డి, నేత,సీపీఐ నరసింహా,యాదయ్య, రాములు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## కెఎల్ అర్ సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరికలు

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 19 : మహేశ్వరం మండలం మొహబ్బాత్ నగర్ కి చెందినపాపా నాయక్ ,శేఖర్ నాయక్ ,బుజ్జేమ్మ,రమేష్,వినోద్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో లో బిజెపి పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.....



## అన్ని వర్గాల గురించి ఆలోచించేది సీఎం కేసీఆర్ మాత్రమేపదేళ్లుగా అభివృద్ధి చేశాం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాం ఆశీర్వదించండి

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వార్త మిర్రర్ :జగిత్యాల నవంబర్ 19: జగిత్యాల అభివృద్ధిపై జీవన్ రెడ్డి చర్చకు సిద్ధమా అని అన్ని వర్గాల గురించి ఆలోచించేది సీఎం కేసీఆర్ మాత్రమేనని, పదేళ్లుగా అభివృద్ధి చేశాం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని నవంబర్ 30న ప్రతి ఒక్కరూ తమవటు హక్కును తప్పక వినియోగించుకోవాలని డా. సంజయ్ కుమార్ ను ఆశీర్వదించి మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిపించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం సాయంత్రం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ రమణ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ గార్లతో తో కలసి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని 2014 అనంతరం రాష్ట్రంలో ప్రజలు అనేక రకాలుగా లబ్ధి పొందుతున్నారని, అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనూ నెంబర్ వన్ గా నిలుస్తుందన్నారు జగిత్యాలను జిల్లా కేంద్రం చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడంతో జగిత్యాల మెడికల్, ఎడ్యుకేషన్ హబ్ గా మారిందన్నారు బీడీ కార్మికులందరికీ రానున్న రోజుల్లో పెన్షన్లను అందిస్తామని, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3 వేల సహాయం మహిళలకు అందిస్తామని రూ 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు మెరిసే ప్రతి వస్తువు బంగారం కాదని నిత్యం ప్రజల కోసం పనిచేసే డా సంజయ్ కుమార్ ను మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే జగిత్యాల పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి మైనార్టీల ఇంటికి పిలవకుండా వెళ్తారని వారు పెట్టిన బిర్యాని తింటారు కానీ వారి అభివృద్ధి గురించి మాత్రం ఆలోచించారని ఎద్దేవా చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అబద్ధాలు ఆడటం అలవాటుగా మారిందని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్లను అమ్ముకున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగా మాట్లాడుతున్నారన్నారు జగిత్యాల లో జరిగిన అభివృద్ధిపై జీవన్ రెడ్డి చర్చకు సిద్ధమా చర్చ స్థలం ఎక్కడో చెప్పాలన్నారు నిత్యం ప్రజల శ్రేయస్సు కోరే సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని నవంబర్ 30న ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జగిత్యాల ఎమ్మెల్యేగా డా సంజయ్ కుమార్ ను గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## జల్పలీ ప్రజా సమస్యలు పరిష్కరిస్తా మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్ది కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ నవంబర్ 19 : మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి లో శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి తదనంతరం పాదయాత్ర చేసుకుంటూ ప్రజల భాద తెలుసుకుని గెలిచిన తర్వాత సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుగ్గిళ్ల గ్రామంలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

వార్త మిర్రర్ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 19సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రజల కోసం పనిచేసేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు.నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ మరో మారు అధికారంలోకి వస్తే 400 రూపాయలకు గ్యాస్, ప్రతి పేద మహిళలకు 3వేల రూపాయలు, ప్రతి ఇంటికి ఐదు లక్షల భీమా అమలు చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొంకటి సురేష్ సీనియర్ నాయకుకు పంతంగి వెంకటేష్ గౌడ్ ,రాజేశ్,శంకర్ బాబు,శంకర్ ,కిరణ్,సంపత్,మల్లేష్, బాబు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండలంలో ముమ్మరంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆదివారం రోజు కామునిగూడెం లో ఇంటి ఇంటికి తిరుగుతూ కేసీఆర్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రస్తుత మేనిఫెస్టోని ప్రజలకు చెప్తూ ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి,రైతు బంధు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్,రైతు కోర్దినేటర్ నాతి రాజు గౌడ్,వార్డు మెంబర్ లోడి లావణ్య మధు గౌడ్,తవిటి పద్మ, తవిటి లక్ష్మీ,మాధవి, పార్టీ సీనియర్ నాయకులు ఎలేందర్,కృష్ణ మూర్తి, శ్రీను, తిరుమల్ రెడ్డి, లింగయ్య, యూత్ నాయకులు నవీన్, వెంకన్న, హమద్, సాయిరామ్, రాజు, సతీష్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద మృతిడు గట్టు చంద్రయ్య కుటుంబానికి పది వేల ఆర్థిక సహాయం చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిర నగర్ కాలనీకీ చెందిన గట్టు చంద్రయ్య (49)గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు రాత్రి మరణించడం జరిగింది. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి సహకారం తో 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన స్థానిక బీ ఆర్ స్ నాయకులు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, రైతు బంధు మండల కోర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి,జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న,గ్రామ రైతు కొఆర్డినెటర్ నాతి రాజు,సీనియర్ నాయకులు గట్టు శంకర్, గట్టు శేఖర్, శ్రీను,ఇస్తారి,వినయ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే ఆయన విజయ సోపానాలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దగౌని సతీష్ గౌడ్

ఎల్బీనగర్ 19 నవంబర్ ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అధిక మెజార్టీతో మూడోసారి విజయం సాధించి ముఖ్యమంత్రి కేసీఆర్ పదవీ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ , శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. ఎల్బీనగర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి మద్దతుగా ఆదివారం సుధీర్ రెడ్డి తో కలిసి మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడు సతీష్ గౌడ్ తనకు సంపూర్ణ మద్దతు తెలపడం అభినంద నీయమని వారికి తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని గుర్తు చేశారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం శివ స్వాముల రాష్ట్ర అధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వహణ అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే గా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల రాష్ట్ర ప్రజలు, ఎల్బీనగర్ ప్రజలు టిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. తాను గత రెండు మూడు రోజులుగా నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రచారానికి చక్కటి స్పందన లభిస్తుందని తెలిపారు. ఎల్బీనగర్లో సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల తో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమని సతీష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో దేవేందర్, గిరి ,సురేందర్, అంజి, విష్ణు, నరేందర్ ,జగన్ పాల్గొన్నారు.



## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ గడపగడపకు ఎక్కుతు దిగుతూ ఓటర్లను కలిసి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ తామర పూవ్వు గుర్తుపైన ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి ఉప్పలయ్య,నాగం శేఖర్ రెడ్డి, కొసన నరేష్, కొసన సతీష్, శ్యామల నరేష్, బొంత పరుషారామ్, తోటకూరి నవీన్, తోటకూరి మచ్చగిరి,బొంత అనిల్, బొంత నవీన్,బట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానికుడు ప్రజా సమస్యలు తెలిసిన అందెల శ్రీరాములును అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### తుక్కుగూడ మున్సిపల్ చేర్మెన్ కాంటేకర్ మధుమోహన్

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 18 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల రెండో వార్డులో ఇంటింటి ప్రచారం పాల్గొన్న తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చేయడం జరిగింది ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఈ అధికార పార్టీ చేసినటువంటి దోపిడీ మరియు నల్ల బిల్లులు ఇంటి టెక్స్ ల విషయంలో పూర్తిగా దోపిడీ చేస్తుందని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు పేదవాడు గూడు కట్టుకుంటే పర్మిషన్ లేదు అనే సాకుతో ఒకటికి 100% అదనపు ఫీజులు వసూలు చేశారని దాంట్లో నిరుపేదల దోచుకున్నారని చైర్మన్ తెలిపారు జిహెచ్ఎంసి లో గ్రామీణ ప్రాంతాలలో లేని నల్ల బిల్లు మున్సిపాలిటీల్లో వసూలు చేశారని ప్రజలకు వివరించారు మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అందె శ్రీరాములు యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరారనితెలిపారు



## బీర్ల ఐలన్న గెలుపు కొరకు గడప గడప ప్రచారం చేస్తున్న కాంగ్రెసు పార్టీ నాయకులు

లయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం 280 వ బూత్ లోని ఓటర్లకు ఎలక్షన్ ఈవీఎం (%జుఎవీ%) పై ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యని గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్ మురారిషెట్టి మల్లేశం గుప్తా, వార్డ్ మెంబర్ కోరే మల్లేష్, నాయకులు దిగొజు శ్రీనివాస్ చారీ,తవిటి వెంకన్న , రాగటి సత్యనారయణ, కొంగరి పరుషరములు,జిల్లాల మధు,యాస మురళీ,తొండల అనిల్, జెట్ట అనిల్,లోడి మహేష్,కోరే హరీష్,తదితరులు పాల్గొన్నారు.



## స్కాం ల కాంగ్రెస్ కావాలా.! సంక్షేమ కెసిఆర్ ప్రభుత్వం కావాలా.! సంస్థాన్ ప్రజలు ఆలోచించాలి

### బిఆర్ఎస్ నాయకులు బాకారం నాగరాజు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం ఎంపిటిసి (1 ) 99వ బూత్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు బాకారం నాగరాజు ఆధ్వర్యంలో కుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు బాకారం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నాడని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జి సింగం కృష్ణ గంజి అంజయ్య. బాకారం సాగర్ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు



## భారత్ వరల్డ్ కప్ గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆత్మకూరు(ఎం)మండలంలోని క్రికెట్ అభిమానులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు భారత్ ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కావడంతో భారత్ వరల్డ్ కప్ గెలవాలని కోరుతూ క్రికెట్ అభిమానులు, యువకులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు జన్నాయికోడె యుగేందర్,శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, యువకులు తవిటి వెంకన్న, కోరే అశోక్,పాండు, తొండల అనిల్,యాస మురళీ,జిల్లాల మధు,నాతి వినయ్,కోరే హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లి మండలంలో బి ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ బిఅరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి చేరిన మండల బిఅరెస్ పార్టీ ఉపాధ్యక్షుడు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల బిఅరెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోపాలపురం సీనియర్ బిఅరెస్ పార్టీ నాయకుడు పూలపల్లి వెంకటేష్ యాదవ్ గోపాలపురంగ్రామ ఉపసర్పంచ్ చిక్కుడు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సమావేశంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై సంచలన ఆరోపణలు చేసిన పూలపల్లి వెంకటేష్ యాదవ్.



## కూనూరు గ్రామ ఉపసర్పంచ్ గుండ్ల శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

భువనగిరి మండలం కూనూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గ్రామ ఉప సర్పంచ్ గుండ్ల శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.,భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కే సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్,వార్డు సభ్యులు వడి నాగరాజు, గోపి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కీసర బిఆర్ఎస్ నేతలు లిచక్రం తిప్పుతున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

### విజయపథం వైపు దూసుకుపోతున్న కాంగ్రెస్

కీసర,వార్త మిర్రర్,నవంబర్19:రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో కీసర మండల వైస్ ఎంపీపీ జలాల్పురం సత్తిరెడ్డి,కీసర గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ,మాజీ ఉపసర్పంచ్ భర్త కందడి ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ గుర్రం లక్ష్మారెడ్డి అనుచరులు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుకి ఇదొక సంకేతం అని,నియంతృత్వ పాలనని అంతమొందించడ%శీ% కోసం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులకి అభినందనలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పనిచెయ్యాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి చామకూర మల్లారెడ్డిఅరాచకాలు,ఆగడాలు,భూదందాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు ఎక్కువయ్యాయని ప్రజలంతా మార్పును కోరుకుంటున్నారని వారు అన్నారు.రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన పెరిగిపోయిందని,మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.ముఖ్యంగా మేడ్చల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని,మంత్రి చామకూర మల్లారెడ్డి అహంకారానికి తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని,అందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి ప్రజల పార్టీ అని, ప్రజా సంక్షేమం కోసం ఆహర్నిశలు పాటుపడుతుందన్నారు.



## బీఆర్ఎస్ ప్రచారాలకు బ్రహ్మరథం మంగళ హారతులతో ఘనంగా స్వాగతించిన మహిళలు

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి :నవంబర్ 19: బీఆర్ ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు ఎక్కడకు బీఆర్ ఎస్ అభ్యర్థి డా సంజయ్ కుమార్ వెళ్లినా ప్రజలు మహిళలు స్వాదరంగా ఆహ్వానిస్తూ ప్రచారం ముగిసే వరకు వెంటే నడుస్తున్నారు పొలాసలో ఆదివారం జరిగిన ప్రచార కార్యక్రమానికి మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పొలాస, హైదర్ పల్లి ఫోరండ్ల గ్రామాల్లో డా.సంజయ్ కుమార్ రాకను పురస్కరించుకొని మహిళలు మంగళ హారతులతో స్వాగతించారు కొందరు వృద్ధులు మాకు కంటి చూపును ప్రసాదించిన దేవుడని డా సంజయ్ ను కొనియాడారు ఈ సందర్భంగా డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక వైద్యుడిగా సేవాభావంతో పనిచేసిన నేను రాజకీయాల్లోనూ సేవచేయాలని లక్ష్యంతో వచ్చానన్నారు నేను మొదటి విడతలోనే అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేయాలని భావించినా కరోనా మూలంగా రెండేండ్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందన్నారు మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని నేను మీ ఆలోచనలకు అందిన అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. ప్రతిపక్ష నాయకుడు 2014 లోనే చివరిసారిగా పోటీచేస్తున్నానని ప్రజల సానుభూతితో గెలిచారని అప్పుడు నేను ఓడానని తిరిగి 2019లో పోటీచేస్తే ఓడించిన ఓటర్లు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుని ఇంట్లో కూర్చోబెట్టారని సంజయ్ అన్నారు. తిరిగి మళ్ళీ పోటీకి సిద్ధమయ్యాడని ప్రజలే ఆలోచించాలని డా సంజయ్ కుమార్ ప్రజలను కోరారు ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు బీఆర్ఎస్ ప్రభుత్వం గరీబోల్ల ప్రభుత్వం ఆసరా పింఛన్, వికలాంగుల పించన్, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు పించన్ ఇచ్చినమన్నారు. రైతులకు రైతు బంధు ఇచ్చామని కాంగ్రెస్ పాలనలో 200 ఉన్న పెన్షన్‌ను 2వేలకు పెంచి పేద వర్గాలకు మేలు చేశామన్నారు మహిళలకు రూ. 3వేల పెన్షన్‌ను త్వరలోనే ఇస్తామని పించన్ ఇచ్చిన తర్వాతనే వచ్చే ఎంపీ ఎలక్షన్‌లలో కవితకు ఓటు వేయమని అడుగుతామన్నారుచేనేత వృత్తిలేక వృత్తిదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు చేనేత కార్మికులకు పింఛన్ ఇచ్చామని, అన్ని గ్రామాల్లో ప్రకృతి వనాలు కట్టిచ్చామని...రైతుల కోసం పోరండ్ల గ్రామంలో గోదాము సైతం నిర్మించామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు భూములకు తహసీల్ వసూలు చేసింద్రని నీటి తీరువా వసూలు చేసింద్రని లోన్లు కట్టుడు ఆలస్యమైతే ఇండ్ల తలుపులు, గిన్నెలు గుంజుకుపోయింద్రు... ఇప్పుడచ్చి తులం బంగారిమిస్తం గ్యారంటీలంటూ నాటకాలు ఆడుతున్నరని ఎద్దేవా చేశారు.దొంగ హామీలతో ఎంపీగా గెలిచిన అరవింద్ ఏ ఒక్క పని చెయ్యకుండా నియోజకవర్గ ప్రజల గుండు గీకిండనినియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన...అన్ని వర్గాలకు మేలు చేసిన. సర్కారు బడులను బలోపేతం చేసినామాన్ని సంజయ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని 30లక్షల మంది విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని,గ్రామాల్లో రోడ్లు వేసినం...కుల సంఘ భవనాలకు నిధులిచ్చినం....రానున్న కాలంలో ఇంకా చేస్తం....తిన్న రేవు మరువద్దు. ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలించుకోవాలని కోరారు-రానున్న కాలంలో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5లక్షల ఉచిత బీమాను కల్పిస్తామని చెప్పారు ఆసరా వికలాంగుల పెన్షన్‌ను రైతు బంధు ఆర్థిక సహాయాన్ని పెంచుతామని, సిలిండర్ ధరను తగ్గించి 400కే అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డిసీనియర్ నాయకులు దామోదర్ రావు ఎల్లా రెడ్డి దావా సురేష్ సర్పంచులు ఎంపీటీసీ లు ఉప సర్పంచ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## హస్తం గుర్తుకు ఓటు వేద్దాం రైతు రాజ్యం తీసుకొద్దాం

వలిగొండ వార్తా మిర్రర్ నవంబర్ 19యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో ఆదివారం రోజున భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారంనిర్వహించారు,మహిళాసోదరీమణులు మంగళహారతులు పట్టి,పూల వర్షంతో అనిల్ కుమార్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు,గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరించి చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు,రైతులకు బేడీలు వేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యేకు దక్కుతుందని,రైతు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు,ధరణి పోర్టల్ రైతుల పాలిట దరిద్రంగా మారిందని,ప్రభుత్వం రాగానే ధరణిని రద్దుచేసి భూభారతి అనే అన్ లైన్ పోర్టల్ అప్ గ్రేడ్ యాప్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు,అరూర్ గ్రామ యాదవ కులస్తులు 40 మంది కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు, సిపిఐనాయకులు,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం,వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద ఘనంగా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 19యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది,వెల్వర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు వార్డు మెంబర్లు ఈరోజు భువనగిరినియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిసమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వచ్చినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు,చేరిన వారిలోబుడిగే కళమ్మ కిష్టయ్య,1వ వార్డు మెంబర్,గన్నేబోయిన కవిత నర్సింహా,3వ వార్డు మెంబర్,పరకాల కవిత వెంకటేశం,4వ వార్డు మెంబర్వేముల జు%ఎ% విజయలక్ష్మీ వెంకటనర్సింహా7వ వార్డు మెంబర్ గుర్రాల రాములు,8వ వార్డు మెంబర్,బూడిద జహంగీర్,వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు,గుర్రాల లక్ష్మమ్మ,మాజీ వార్డు మెంబర్,ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.టీ మంత్రి కేటీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్" ఐటీ మున్సిపల్ శాఖ "మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా పట్టణ మండల మరియు గ్రామస్థాయి బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యువజన విభాగం నాయకులు బిఆర్ఎస్ అనుబంధ సంస్థల నాయకులు భువనగిరి నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కేటీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ పైళ్ళ శేఖర్ రెడ్డ" హైట్రిక్"విజయానికి మరింత మెజార్టీ కి మనమందరం కృషి చేయాలని కేటీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరికి నిరసనగా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వెల్మకన్నె గ్రామ సర్పంచ్ - చలమల వెంకట్ రెడ్డి

గట్టుప్పల్, వార్త మిర్రర్:ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నారబోయిన రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గట్టుప్పల్ మండలం,వెల్మకన్నె గ్రామ సర్పంచ్ చలమల వెంకట్ రెడ్డికండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డివెల్మకన్నే సర్పంచ్ చలమల వెంకటరెడ్డి మాట్లాడుతూమాగ్రామంలో విద్యా వ్యవస్థ చాలా ఇబ్బందుల్లో ఉంది..ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో రెగ్యులర్ టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు..స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదు...గట్టుప్పల్ మండల ఏర్పాటులో వెల్మకన్నె గ్రామం కీలకం..ఇక్కడ ఆస్పత్రి పెట్టాలని ఎమ్మెల్యేని ఎన్నోసార్లు కోరిన పట్టించుకోలేదు.. మీకెందుకు ఎడ్యుకేషన్, మీకెందుకు వైద్యం అన్నారు...పైగా నాపై బిజెపికి అమ్ముడుపోయాడు, బిజెపికి పనిచేస్తున్నాడని నాపై ఆరోపణ చేశాడు కూసుకుంట్ల..భర్తలు చనిపోయిన 30 మందికి పింఛన్లు రావాలి... సర్పంచ్ గా వాళ్లకు సమాధానం చెప్పలేకపోతున్నాం..దళిత బంధు,బీసీ బందు, గృహలక్ష్మి ఇవన్నీ ప్రజలను మోసం చేసే పథకాలు..ఈ పథకాలను ఇస్తే అందరికీ ఇవ్వండి ఒకరిద్దరికి వద్దని చెప్పిన..ఈ సర్పంచ్ మంచోడు కాదని నాపై ఆరోపణలు చేశాడుఅర్హత లేని వాళ్లకు బీసీ బందు ఇచ్చాడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రధాన కారణం మా గ్రామానికి విద్య వైద్యం రవాణా సౌకర్యాలు మెరుగుపరచుకోవడానికి..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభివృద్ధికి సహకరిస్తాడుగ్రామం అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలి అని అన్నారు.



## బహుజనుల రాజ్యాధికారం రంగన్నతోనే సాధ్యం సీపీఎం కు బీఎస్పీ సంపూర్ణ మద్దతు

మిర్యాలగూడ, నవంబర్:- 19 ( వార్త మిర్రర్)బహుజనుల రాజ్యాధికారం రంగన్నతో సాధ్యమవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, బిఎస్పీ రాష్ట్ర నాయకులు రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బహుజన సమాజ్ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తున్న అందులో భాగంగానే జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు కొన్ని అనివార్య కారణాలు నిత్య బిఎస్పి వేసిన నామినేషన్ తిరస్కరణ గురైందని చెప్పారు బహుజన సమాజ్ పార్టీ పేద ప్రజల కోసం పనిచేసే నాయకులకు అండగా నిలుస్తుందని చెప్పారు ప్రధానంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడే నాయకులకు సిపిఎం పార్టీ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అనుగుణంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడడంతో పాటు అంబేద్కర్ ఆశలను సాధించడంలో కమ్యూనిస్టు పార్టీ పాటుపడుతుందన్నారు. ముఖ్యంగా సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నారని అందుకే తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నీల్ సలాం లాల్ సలాం నినాదంతో కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్నట్లు చెప్పారు. జరగబోయే ఎన్నికల్లో బ్యాలెట్లు ఏనుగు గుర్తు ఉండకపోవడం వల్ల కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు జూలకటి రంగారెడ్డి గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఆయన గెలుపు కోసం బీఎస్పీ పార్టీ కార్యకర్తలు నాయకులు శయా శక్తుల కృషి చేయాలన్నారు. సైనికులుగా పనిచేసి రంగన్న గెలుపుకు పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్,బీఎస్పీ నాయకులు దినేష్, శాంతి కుమార్, గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

# సకలజనుల సంక్షేమమే బిజెపి లక్ష్యం మ్యానిఫెస్టోలో సంక్షేమ అభివృద్ధి పథకాలు

## కాంగ్రెస్ వి ఓటు బ్యాంకు రాజకీయాలు

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి



వార్త మిర్రర్ :జగిత్యాల జిల్లా ప్రతినిధి :నవంబర్ 19: సకలజనుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా బిజెపి ఎన్నికల మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని జగిత్యాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి అన్నారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీ గత రెండు పర్యాయాలుగా అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజల చెవిలో పూలు పెట్టిందని విమర్శించారు తాము అధికారంలోకి వస్తే దళితుడిని మొదటి సీఎం చేస్తానని నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, రైతుల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చకుండా ప్రజల చెవిలో పూలు పెట్టిందన్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేశారని వారి ఆకాంక్షలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని ప్రకటిస్తూనే వరి ధాన్యంలో కోత విధించి రైతుల చెవిలో పూలు పెట్టిందన్నారు డబుల్ బెడ్ రూమ్ హామీ ఇచ్చి ఆ హామీ నెరవేర్చకుండా నిరుపేదల మోసం చేసిందన్నారు మరోవైపు కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తూ ఒకే వర్గానికి లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించి మెజార్టీ ప్రజల ఆకాంక్షలను గాలికి వదిలేసిందన్నారు భారతీయ జనతా పార్టీ కుల మత వర్గ బేధాలు లేకుండా సకల జనుల సౌభాగ్యం అభివృద్ధి ధ్యేయంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు తాము అధికారంలోకి వస్తే అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి పట్టాలను పంపిణీ చేస్తామని తెలిపారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2016లో వివిధ కారణాల చేత 13 లక్షల రేషన్ కార్డులను తొలగించారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పని చేస్తుందని వరికి రూ.3100 మద్దతు ధరతో పాటు ఎరువుల సబ్సిడీని కొనసాగిస్తామన్నారు. ఫసల్ బీమా యోజన అమలు చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. పసుపు రైతులను ఆదుకోవడం కోసం పసుపు బోర్డు తో పాటు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. అవసరమైన రైతులకు దేశీ ఆవులను పంపిణీ చేస్తామని, మహిళా రైతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా ల్యాప్టాప్లను పంపిణీ చేస్తామని మహిళా సంరక్షణ కోసం 21 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2 లక్షలు అందజేస్తామన్నారు పొదుపు సంఘాలకు ఒక శాతం వడ్డీతో రుణాలు అందజేస్తామని తెలిపారు నిరుపేద మహిళలకు ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు నిరుద్యోగ యువత కోసం యుపిఎస్సి తరహాలో టిఎస్పిఎస్సి ద్వారా ఆరు నెలలకోసారి ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చే విధంగా జాబ్ క్యాలెండర్ను రూపొందిస్తామన్నారు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రతి మండలానికి ఒక మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తామని, బడ్జెట్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఫీజుల నియంత్రణకు కమిటీ వేస్తామన్నారు నిరుపేదల వైద్యం కోసం రూపాయలు 10 లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమాను కల్పిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు పెంచుతామని తెలిపారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు తెలంగాణ ఆరాధ్య దైవమైన సమ్మక్క, సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తిస్తామని తెలిపారు వయోవృద్ధులకు ఉచితంగా పవిత్ర పుణ్యక్షేత్రాలైన కాశి అయోధ్యకు దర్శన సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు టిఆర్ఎస్ పార్టీ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి అవినీతి సొమ్మును ప్రభుత్వ స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపడతామన్నారు. ధరణి తో ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలను తొలగించేందుకు మాభూమి పేరుతో కొత్త వెబ్సైట్ను ప్రారంభిస్తామని తెలిపారు ఉద్యోగస్తులకు 5 సంవత్సరాలకు ఒకసారి పిఆర్సి ని ఏర్పాటు చేసి ఒకటవ తేదీలోగా జీతాలు చెల్లించేందుకు చర్యలు చేపడతామన్నారు గల్ఫ్ సోదరుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడమే కాకుండా గల్ఫ్ దేశాల్లో తెలంగాణ భవన్ ను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ కోసం వ్యాట్ ను తగ్గిస్తామని తెలిపారు జగిత్యాల నియోజకవర్గం లోని వెనుకబడిన మండలాలను గుర్తించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కుల వృత్తులను ఆదుకుంటామని తెలిపారు గత 30 ఏళ్లుగా ఉద్యమిస్తున్న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం వేస్ట్ మేనేజ్మెంట్ లో వారిని సహా యజమానులుగా గుర్తిస్తామని తెలిపారు బీడీ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తామన్నారు తమ కాళ్ళ మీద తాము నిలబడి స్వయం సమృద్ధి సాధించేలా బిజెపి మేనిఫెస్టో రూపొందిస్తే బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బలహీనవర్గాలకు చెందిన ఆడబిడ్డనైన తనను ఒక మారు ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని బోగ శ్రావని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు ఉపాధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం నాయకులు శేఖర్ చింత అనిల్ బొమ్మకంటి ప్రమోద్ ప్రేమ్ సాగర్ ఎర్ర శీను మల్లారెడ్డి చెట్పల్లి గణేష్ సునీల్ మరియు తదితరులు ఉన్నారు



## సుధీర్ రెడ్డి గెలుపు కోసం వనస్థలిపురంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి

ఎల్బీనగర్ 19 నవంబర్ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి విజయం కోసం వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజలు, కాలనీ వాసుల నుండి విశేష స్పందన లభిస్తుందని, ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి మూడవ సారి అధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలే సుధీర్ రెడ్డి విజయానికి దోహద పడతాయని కాలనీ వాసులు స్వచ్ఛందంగా వివరిస్తున్నారని జిట్టా రాజశేఖరరెడ్డి చెప్పారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులను ఎల్బీనగర్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని , నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పట్ల పూర్తి విశ్వాసంతో ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారనిగుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస ఉద్యమ రాష్ట్ర నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, చాపల శ్రీనివాస్ యాదవ్, అజయ్ యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జి రవి పాల్గొన్నారు.



## చౌల్లరామారం గ్రామంలో జోరుగా సాగుతున్న రెండో విడత ప్రచారం

అడ్డగూడూరు నవంబర్ 19( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు: చౌల్లరామారం గ్రామంలో రెండో విడత ప్రచారంలో భాగంగా ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు అనే నినాదంతో బిఆర్ఎస్ పార్టీ, మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ MLA అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటిటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తూ పలు కాంగ్రెస్ కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య బిఆర్ఎస్ మండల నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు తోట కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డి.రేపాక వాసికి డాక్టరేట్



అడ్డగూడూరు, నవంబర్ 19: (వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామానికి చెందిన సూరారం సురేష్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నుండి శనివారము సాయంత్రం పీహెచ్డీ పట్టా అందుకున్నారు.. పిహెచ్డి పొందిన సందర్భంగా సూరారం సురేష్ కుమార్ ను గ్రామస్తులు కుటుంబ సభ్యులు అభినందించారు.



## యువత చూపు బిజెపి వైపు యువతరం ఓటుతోనే కే సి ఆర్ కు బుద్ధి చెప్పాలి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19.176 బూత్ కమిటీ ఆధ్వర్యంలోబిజెపి ఎమ్మెల్యే ధర్మపురి అరవింద్ అన్న గెలుపుకై విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది..ఇటు కోరుట్ల నియోజకవర్గంలో, అటు తెలంగాణ రాష్ట్రంలోయువత అంతా బిజెపి వైపు చూస్తుందని,కెసిఆర్ ప్రభుత్వంలో ఎన్ని ఉద్యోగ ఎన్ని ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిన యువతీ యువకులు అప్లై చేసుకోవడం జరిగింది.తదనంతరం కెసిఆర్ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్తదనంతరం కెసిఆర్ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్ లను నిలిపివేయడం రద్దు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుకున్నారు.యువతరం అంతా బిజెపికి ఓటు వేసి కేసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు గిన్నెల అశోక్,మహిళా మోర్చా నాయకురాలు పూర్ణిమ చౌదరి,జక్కుల ప్రవీణ్ కుమార్,బెజ్జారపు చందు, కటకం వినయ్, కొమ్మనపల్లి రాజేందర్,దురిశెట్టి సత్యనారాయణ,బజాజ్ మహేష్, పవన్తదితరులు పాల్గొన్నారు..

## చట్టసభల్లో పేదల గురించి మాట్లాడే నాయకుడు కావాలంటే కందాడి మణిపాల్ రెడ్డిని గెలిపించండి

## ధన ప్రభావంతో గెలిచిన అభ్యర్థులు వారి వ్యక్తిగత అభివృద్ధిని కోరుకుంటున్నారు

## ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల కోసం పనిచేశానని తెలంగాణ అమరవీరుల కుటుంబాల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశానని రైతు సమస్యలపై నిత్యం అలుపెరుగని కార్యక్రమాలు నిర్వహించానని "విద్యా "వైద్యం "ఉపాధి "కోసం ప్రభుత్వంపై ఒంటరిగా పోరాడానని నన్ను ప్రభుత్వం నా ప్రజా పోరాటాన్ని అడ్డుకున్న ప్రజల పక్షాన నిలబడ్డానని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి చట్టసభలకు పంపించాలని కోరారు.చట్టసభల్లో పేదల గురించి మాట్లాడే నాయకుడే లేరన్నారు. ధన ప్రభావంతో గెలిచిన అభ్యర్థులు వారి వ్యక్తిగత అభివృద్ధిని కోరుకుంటరు తప్ప పేద ప్రజల సమస్యలను ప్రస్తావించడం లేదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే నన్ను గెలిపిస్తే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రభుత్వంపై పోరాడే వాడు చట్టసభల్లో ఉంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆలేరు నియోజకవర్గ ప్రజలు మైకు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మణిపాల్ రెడ్డి జీవితమంతా ప్రజా ఉద్యమాలకే అంకితం ఒక అవకాశం నాకు కల్పించాలని కోరారు కందాడి మణిపాల్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరేశం గెలుపు కొరకై చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో నీ 8వ వార్డ్ చంద్రపురి కాలనీ వార్డ్ వెంకటేశ్వర కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను మహిళలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , పోకల దేవదాస్, కోనేటి కృష్ణ ,కుక్కల మోహన్ ,జిట్ట చంద్రకాంత్ ,ఏర్పుల పరమేశ్ బొబ్బలి రామ్ రెడ్డి ,పాల శివ, జిట్టా బిక్షం, జిట్ట చిన్నస్వామి, కోసనం అశోక్ ,కల్లెంనర్సింహ, దేశపాక రాకేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది




## కోరుట్లలో త్రిశక్తి మాత అమ్మవారికి 10 గ్రాముల నెక్లెస్ విరాళం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19.నిజామాబాద్ గ్రామానికి చెందిన శ్రీరామ్ బాల్ కిషన్ - లత దంపతుల కుమారుడు ఆదిత్య విశ్వనాథ్ - ప్రసూన దంపతులు కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహించే త్రిశక్తిమాత దేవాలయంలో సంఘ అధ్యక్షులు కటుకం గణేష్ చేతులమీదుగా అమ్మవారికి పది గ్రాముల బంగారు నక్లెస్ ను విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం త్రిశక్తి మాత అమ్మవారు చాలా మహిమగలదని విని ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కగా కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమైన త్రిశక్తిమాత అమ్మవారికి తన వంతు చిరు కానుకగా పది గ్రాముల బంగారు నక్లెస్ ను విరాళంగా అందిస్తున్నామన్నారు ఇలాంటి మహిమగల అమ్మవారు కోరుట్ల పట్టణంలో ఉండడం కోరుట్ల పట్టణ ప్రజల అదృష్టమన్నారు ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి గౌరవఅధ్యక్షులు కట్ట నారాయణ సంఘ అధ్యక్షులు కటుకం గణేష్ తదితరులు పాల్గొన్నారు



## వెలిమినేడు మండలం గా చేయా

చిట్యాల వార్తా మిర్రర్:నల్లగొండ జిల్లా వెలిమినేడు గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని వెలిమినేడు మండల సాధన సమితి డిమాండ్ చేసింది. ఆదివారం గ్రామంలో కమిటి సమావేశం జరిగింది. ఎమ్మెల్యే లింగయ్యకు విషయం తెలియచేసినా, ప్రచారానికి వచ్చినప్పుడు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే లింగయ్య సోమవారం జరిగే నకిరేకల్ సభలో వెలిమినేడు మండలం పై సీఎంతో ప్రకటన చేయించాలని మండల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కమిటి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నరసింహ, అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్, ఆడెపు మహేష్, కూనూరు గణేష్, గోలి సాయికిరణ్, పోలగోని విజయ్ ప్రసాద్, దత్తాత్రి, చింటు, ప్రసాద్, శివ పాల్గొన్నారు.



## వివాహా కార్యక్రమానికి హాజరైన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణంలోని బి యన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో చిర్రబోయిన యాదయ్య యాదవ్ కుమార్తె ఉమాదేవి - సాయి కృష్ణా యాదవ్ వివాహా కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆది మల్లయ్య, కౌన్సిలర్ బెల్లీ సత్తయ్య , జిట్ట బొందయ్య, శివప్రసాద్, కోనేటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు





## సొమ్ము బిజెపి ప్రభుత్వానిది సోకు బీఆరెస్ ది

## బి ఆర్ ఎస్ కు నూకలు చెల్లిపోయాయి

## కాంగ్రెస్ ఈ దేశానికి పట్టిన ఎన్నో ఏళ్లనాటి శని

## బీఆరెస్ చేసిన అభివృద్ధి నేతి బీరకాయలో నేతి లాంటిదే

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 19ఇబ్రహీంపట్నం నియోజకర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ తుర్కయాంజాల్ మునిసిపాలిటీ పరిధిలోని సుందర్వన్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్, స్వాగత్ హోటల్, కమ్మగూడ ఫ్యాక్టరీ, కమ్మగూడ కమాన్, రాగన్న గూడ, పాటిగూడ, స్వరాజ్ నగర్, యంజాల్ నుండి సబ్ స్టేషన్, ఎన్. ఎస్.కే నగర్, ఎం.ఎం. కుంట, బ్రాహ్మణపల్లి, కోహెడ, ఉమర్ ఖాన్ గూడ, తొర్రూరు, మునగనూర్ గ్రామాల్లో విస్తృతంగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలుగ్రామాల్లో రోడ్ షో నిర్వహించి ప్రధాన కూడళ్లలో బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడి భూముల్ని అమ్ముకొని సిద్ధిపేట, సిరిసిల్ల ను డెవలప్మెంట్ చేసుకుంటే మరి ఇక్కడి ప్రాంత ప్రజలు ఏమై పోవాలి. స్థానిక ఎమ్మెల్యే కనీసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.తిరుమల హిల్స్ లో మంచిరెడ్డి ఇల్లు, మల్'రెడ్డి ఇల్లు కలిసే ఉంటాయని, ఇద్దరి మధ్యలో కొట్టుకునేంత వైరం ఉంటే అక్కడ కొట్టుకోకుండా ఇక్కడికొచ్చి కార్యకర్తలను రెచ్చగొడుతూ ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. బీఆర్ ఎస్ అభివృద్ధి నేతి బీరకాయలో నేతి లాంటిదేనని విమర్శించారు.బీఆర్ ఎస్ ధనప్రవాహంతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలలో డజను మంది కట్టప్పలు ఉన్నారని అన్నారు. బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలంటే బిజెపికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.పోరెడ్డి నర్సింహ్మా రెడ్డి, అర్జున్ రెడ్డి, బిజెపి తుర్కయాంజాల్ మునిసిపల్ అధ్యక్షులు నర్సింహ్మా గౌడ్, పురుషోత్తం, దేవేందర్, ప్రేమ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్ గౌడ్, మునిసిపల్ యువమోర్చా ఓబీసీ జనరల్ సెక్రటరీ అజయ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తూళ్ల వసంత గౌడ్, స్పోక్స్ పర్సన్ రజిని, యాదగిరి తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



## శ్రీమన్నారాయణ పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీసంస్థాన్ నారాయణపురంలో నిర్మించిన శ్రీమన్నారాయణ పిరమిడ్ ధ్యాన కేంద్రన్ని పరిణీత పత్రి శ్రీమన్నారాయణ పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, పిరమిడ్ నిర్మాతలు దేశిడి ప్రభావతి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో, స్వర్ణమాల పత్రీజీ ఆశీస్సులతో, దేశిడి ప్రభావతి నరేందర్ రెడ్డిలు నిర్మాణం చేయించిన శ్రీమన్నారాయణ పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని పరిణిత పత్రి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు.వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి తరలివచ్చిన ధ్యానులు ఈ పిరమిడ్ లో ధ్యాన సాధన చేశారు. పిరమిడ్ మాస్టర్ గణేష్ బృందం ఆధ్వర్యంలో సంగీత నాద ధ్యాన సాధన చేశారు. ధ్యానులందరూ పిరమిడ్ ప్రాంగణంలో కార్తీక వనభోజనాలు స్వీకరించారు.ఈ ఉత్సవంలో పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీమంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సిపిఎం , బి ఆర్ఎస్ కౌన్సిలర్లు

మిర్యాలగూడ , నవంబర్ :-19 (వార్త మిర్రర్ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. ఇటీవల బి ఆర్ఎస్ నాయకులు కొందరు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆదివారం మిర్యాలగూడ లో మాజీమంత్రి సీనియర్ నాయకులు మాజీమంత్రి కుందూరు జానారెడ్డి , పిసిసి కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సిపిఎం , బి ఆర్ఎస్ కౌన్సిలర్లు 47 వ వార్డు కౌన్సిలర్ సిపిఎం పార్టీకి చెందిన అబ్దుల్ ఘని, 29వ వార్డు కౌన్సిలర్ టిఆర్ఎస్ పార్టీకి చెందిన జావిద్, మాజీ కౌన్సిలర్ యాదగిరి తో పాటు వందమంది బిఆర్ఎస్ , సిపిఎం పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి గెలుపుకై కృషి చేయాలని, మిర్యాలగూడలో కాంగ్రెస్ జెండా ఎగిరేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలు, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.





## రానున్న కాలంలో తుక్కుగూడ ప్రాంతం మరో హైటెక్ సిటీ గా మారబోతుంది

### మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

తుక్కుగూడ వార్త మిర్రర్ నవంబర్ 19 : తుక్కుగూడ మున్సిపాలిటీ దేవేంద్ర నగర్ కాలనీలో జరిగిన రోడ్ షో లో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు 6600 కోట్లతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో రైలు....ఈ ప్రాంతం దశ,దిశ ఉహాలకందని విధంగా మారనుంది.ఇప్పటికే 52 కంపెనీలు రాగా,ఫ్యాక్స్ కాన్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లాలని సబితమ్మ విజ్ఞప్తి చేసారు.మహిళలకు వంటింటి కష్టాలు తెచ్చి గ్యాస్ ధరను 1200 రూపాయలు చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం.బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే 400 రూపాయలకే గ్యాస్ సీలిండర్...ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ప్రతి మహిళ వంటింట్లో గ్యాస్ బండకు దండం పెట్టి పోలింగ్ స్టేషన్లో కారు గుర్తుకు ఓటువేయండి.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచకుండా,ఫలితాలు రాగానే తిరిగిపెంచుతుందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీ ప్రభుత్వం 1200 రూపాయలకు పెంచిన గ్యాస్ ధరను 800 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం భరించి 400 కే గ్యాస్ సీలిండర్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.నియోజకవర్గములో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.రంగారెడ్డి జిల్లా నేడు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించింది అంటే,జిల్లాలో 100 కోట్లకు ఎకరా భూమి ధర పలుకుతుంది అంటే,పరిశ్రమల స్వర్గ ధామంగా మారింది అంటే అందులో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కృషి ఎంతో ఉందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో తెలంగాణ అన్నపూర్ణగా మారిందన్నారు.మహేశ్వరం నియోజకవర్గములో వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు.కందుకూరు మండలంలో మెడికల్ కళాశాల,450 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు..



## కుంభం ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 19యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి, నర్సాయి గూడెం గ్రామాల్లో ఆదివారం రోజున భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం,నిర్వహించారుకాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు,ముద్దాపురం గ్రామం నుండి పలువురు యువకులు కుంభం సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు,సిపిఐ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ 30వ వార్డ్ లో గడప గడప ప్రచారం

### ఎంబేరి సత్యనారాయణ పిలుపు జువ్వాడీ గెలుపు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 19.పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు బడి ఉందని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మమేకమై ప్రజల పక్షాన నిలబడి నియోజకవర్గ అభివృదే లక్ష్యంగా ప్రజా సేవ అభీష్టం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడీ నర్సింగరావును అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జూవ్వాడి నరసింగరావు మద్దతుగా జూవ్వాడి కృష్ణారావు ,విజేత ఈరోజు 30వ వార్డులో పట్టణ జాయింట్ సెక్రెటరీ ఎంబెరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడప కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు పాల్గొన్న నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పైళ్ళని భారీ మెజార్టీతో గెలిపించాలి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 19యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం నాడు భారీ బైక్ ర్యాలీతో వెళ్లి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నరసింహ వార్డు నెంబర్ బాలరాజు,కేశవైన లక్ష్మణ్ ఎర్ర మహేందర్ గీష శ్రీనివాస్ బుంగ మట్ల ప్రభాకర్ సురేష్ ఎర్ర శ్రీకాంత్ బాల్ రెడ్డి నిమ్మల మహేందర్ శశాంక్ శివ నర్సిరెడ్డి ఎల్లయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మేన గ్రామంలో ప్రచారం నిర్వహించిన బి ఆర్ యస్ నాయకులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 19జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం బొమ్మేన గ్రామంలో వేములవాడ నియోజకవర్గం బి ఆర్ యస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు గెలుపు కోసం 58 బూత్ లో గడప గడప కు తిరుగుతూ నాయకులు ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం కొత్తగా చేయబోయే పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్తించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పిడుగు లావణ్య-తిరుపతి రెడ్డి,బూత్ అధ్యక్షులు దొంగిసరం రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు కడారి వెంకటస్వామి, చెక్కపల్లి రాజకుమార్,జంగం రంజిత్, బోయిని రఘు,గొర్ల గంగరాజాం,అల్లే నర్సన్న,జూంభర్తీ గంగాదర్ , ఎండి.వారిష్ పాల్గొన్నారు.



## కిష్టంపేటలో క్షుద్ర పూజల కలకలం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపింది. గ్రామానికి చెందిన కచ్చకాయల శేఖర్ ఇంటి ముందు అర్ధరాత్రి ఎవరో నిమ్మకాయలు బొట్టు పసుపు కొబ్బరికాయ మొదలగునవి పెట్టి వెళ్లారు తెల్లారి వీటిని చూసిన శేఖర్ కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు ఎవరో తమ ఇంటికి కుటుంబానికి కీడు తలపెట్టడానికి క్షుద్ర పూజలు చేసి తన ఇంటి ముందు ఉంచారని తెలిపారు. తమ కుటుంబం ఎప్పుడు ఎవరికి కీడు తలపెట్టలేదని ఎందుకు ఇలా మమ్మల్ని టార్గెట్ చేస్తున్నా రో తెలియడంలేదని అన్నారు, శేఖర్ ఇంటికి కిష్టంపేటలోని గ్రామ ప్రజలందరూ శేఖర్ ఇంటి ముందుంచిన వస్తువుల ను చూసి ఇది కచ్చితంగా క్షుద్ర పూజలే అని తలోరకంగా అనుకుంటున్నారు.

## ఎన్ని కలల అక్షర సత్యం గోవిందుల జలపతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19ఎజెండా అంటే తెలవనోడు జెండా నా చేతికి ఇస్తే అన్ని తెలిసిన నేను జెండా మోస్తున్నాను అంటే రాత రాని వానికి రాజ్యాన్ని ఇచ్చి తలరాత మార్చమంటూ రోధిస్తున్నాను. ఏడుగురు వెళ్లాల్సిన ఆటోలో 14 మంది ఎక్కి వెళ్తున్నాం అంటే భద్రత లేని బతుకు లకు నేనే పునాది వేస్తున్నాను. ఆటో దిగి సభా ప్రాంగణానికి నడుస్తుంటే 14 గా కూడిన మేము ఎవరి దారి వెంట వారే వెళ్తుంటే దేనికి ఆకర్షించబడి ఐక్యత కోల్పోతున్న%శీ% అని అర్థమవుతుంది. ఒక నీళ్ల పాకెట్ కొరకు బుక్కెడు బువ్వ కొరకు నోరు ఎల్లాబెట్టుకొని వందల మంది ఎగబడుతుంటే స్టేజి మీద నాయకుడు అభివృద్ధి ఎంతో ఘనం అంటున్నారు కరువు మాత్రం నా కళ్ళముందే కనబడుతుంది. పదుల సంఖ్యలో నాయకులు చల్లటి గాలిలో పట్టు పాన్పుల మీద కునుకు నిద్రలో ఉంటే వేల సంఖ్యలో మేము కటిక నేలపై మండుటెండలో మండే కొర్రాయిలై కొట్లాడుతున్నం. నాయకునికి నాకు 4 అడుగుల దూరమే అయినా బేదం మాత్రం మైళ్ళ దూరం స్పష్టంగా కనిపిస్తుంది. యువతకు ఉద్యోగాలు కల్పించామన్నాడు మేము వచ్చిన ఆటో డ్రైవర్ ఉన్నత చదువులు చదివినోడే, లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాము అన్నాడు సభ నడిచే 10 ఎకరాలు బీడు భూమె. ఒక నాయకుని ప్రసంగంలో మహిళలకు ఉపాధి కల్పించామన్నాడు అప్పుడే నా ముందు పల్లీల అమ్ముతున్న ఓ తల్లిని చూస్తే జాలి వేసింది. వలసలు ఆగిపోయాయి అన్నాడు ఒక గంట వ్యవధిలోనే పలువురు గల్ఫ్ మిత్రులు పలకరింపులతో కనిపించారు ఎప్పుడు వచ్చావు ఎప్పుడు వెళ్తున్నావు అని ఇలా ఎన్నో ఇంకెన్నోచివరకు తిరుగు ప్రయాణం కొద్ది గంటల ముందు అందంగా కనిపించిన సభా ప్రాంగణం అంగడి బజార్లగా అయింది చేతిలో కనిపించిన జెండా కాళ్ళ కిందికి చేరింది. నలుగురు రోడ్డుపై ఆవేశంతో ఉన్నారు పలకరిస్తే తెలిసింది తీసుకువచ్చిన నాయకుడు పత్తా లేడు అని, నాయకున్ని నమ్మి వచ్చి రోడ్డుపాలు అయినా నలుగురిని చూస్తే జాలివేసింది, ఆ నాయకుడిపై కోపం వచ్చిందిఇలా ఎన్నో ఇంకెన్నో మాటలకు చేతలకు పొంతనలేని దృశ్యాలు కళ్ళముందే కదలాడుతుంటే కవిగా నా మదిలో కావ్యాలెన్నో కదులుతున్నాయి ఆలోచిస్తూ ఆలోచింపజేస్తూ పిలుపు ఒక్కటే సంబరం తిరుగు ప్రయాణం తిట్ల పురాణం.

## టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆదం విజయకుమార్

### సొంత గూటికి చేరుకున్న సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఆదం విజయకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19... కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘంగా పనిచేసి బీజెపిలో చేరిన ఆదం విజయకుమార్ తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన ఆదం విజయకుమార్ ను రేవంత్ రెడ్డి అభినందించి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సికింద్రాబాద్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని రేవంత్ రెడ్డి ఆదం విజయ్ చెప్పారు.



## ప్రజా ఆశీర్వాద సభకు బయల్దేరిన 9వ వార్డు బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్ సొన జయరాం నాయక్,పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వావి

అమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19ఆదివారం కల్వకుర్తి లో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు కౌన్సిలర్ సోనా జయరాం,గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టి నాయకులూ కార్యకర్తలు ప్రజలతో భారీ ఎత్తున బయల్దేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చక్రి నాయక్, గుత్తి శేఖర్, గోపాల్, బి బాలస్వామి, చంద్రమౌళి, రాములు, బాలు, జలీల్ తదితరులు పాల్గొన్నారు






## శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని నడిపిస్తుంది డాక్టర్ ముव్వారామారావు

### ఉత్తమ పౌర సమాజమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం డాక్టర్ బ్రహ్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ :- 19 ( వార్త మిర్రర్ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం వల్ల సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ము వ్వా రామారావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ మూఢత్వం నివారణ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక చైతన్యంతో పాటు ,శాస్త్రీయ పరిజ్ఞానం లేకపోతే సమాజం అధోగతి పాలవుతుందని శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచవలసిన బాధ్యత జన విజ్ఞాన వేదిక ఉందని అన్నారు. తదనంతరం జన జ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు తెలంగాణ అధ్యక్షులుగా నర్రా రామారావు, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి సుదర్శన్, కోశాధికారి బోట్ల రాజమల్లయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టి వి రావు, జెవివి జాతీయ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, డాక్టర్ మురళీధర్, డాక్టర్ నాగేశ్వరరావు, జె కొండల్ రెడ్డి, మియా సత్తార్, గోపాల్ నాయక్, బేగం, ప్రభాకర్, ఉదయ, రాజరత్నం, భీమార్జున్ రెడ్డి, విజయలక్ష్మి,కొండమ్మ,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## గంభీర్పూర్ గ్రామంలో 78 బూత్ లో పచారం నిర్వహించిన బి ఆర్ యస్ నాయకులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 19జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో బి ఆర్ యస్ నాయకులు ఇంటి ఇంటికి తిరుగుతూ వేములవాడ నియోజకవర్గం బి ఆర్ యస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు ను కారు గుర్తుపైన ఓటు వేసి ఎమ్మెల్యే గా భారీ మెజారితో గెలిపించాలని ప్రజలను అభ్యర్తించారు.అలాగే మూడోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిని చేయడం వల్ల కొత్తగా ప్రజలకు లభించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పోతు సిందూజ-రాజశేజర్, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్,ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, నస్కూరి భాస్కర్, ఎన్నమనేని సాగర్ రావు, కాల్వ సత్యనారాయణ, తొర్తి దేవేందర్, శనిగరపు నగేష్, కమ్మరి సత్తయ్య, పబ్బ శ్రీధర్,కొండారి సునీల్ రావు,ఓలపు మారుతి,గొల్లమాడ గణేష్,పాము గంగాధర్, పెండం కొండగట్టు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి పోటీలలో తృతీయ స్థానం సాధించిన రక్షిత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బొడ్డు పెల్లి రక్షిత సికింద్రాబాద్లోని ఐఐసిటి ఆడిటోరియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలలో తృతీయ స్థానం సాధించింది. తృతీయ స్థానంలో నిలిచిన రక్షిత కు డాక్టర్ రామచంద్ర రూ. 6000 ప్రశంసా పత్రంతో సన్మానించారని ఉపాధ్యాయుడు దాసరి రామస్వామి బొల్లెని చిన్నయ్య తెలిపారు. ప్రతిభ కనబరిచిన రక్షితను పలువురు అభినందించారు.



## బీఆర్ఎస్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 19సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించటం జరిగింది.రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని,రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో రూపొందిచినట్లు వివరించటం జరిగింది.కాంగ్రెస్కు ఓటేస్తే రాష్ట్రాభివృద్ధి శూన్యం. ఓడిపోతామనే భయంతో రోజుకో కొత్తరకం మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ ఓట్ల కోసం ముందుకొస్తుంది.నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జనరంజక పాలన కొనసాగించారని, ప్రజలు మరోమారు ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ,మరోసారి కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధికార ప్రతినిధి బోనగిరి శ్రీనివాస్, పాక్స్ వైస్ చైర్మన్ దీటి బాలనర్సు, గ్రామ శాఖ అధ్యక్షులు కవ్వంపల్లి లక్ష్మణ్, మాషం బాబు,వడ్లురి పర్షరాములు, చింతకింది పర్షరాములు, శ్రీనివాస్,యువకులు కార్యకర్తలు,పాల్గొన్నారు



## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ కు బౌద్ధనగర్ డివిజన్ లో ప్రచారానికి మంచి స్పందన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19... బౌద్ధనగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఆయన సతీమణి ఆదం ఉమాదేవి కి ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. “ఆదం జీవితం ప్రజా సేవకే అంకితం “అని నినాదాలు చేస్తూ ప్రజలు మద్దతు పలికి కాంగ్రెస్ రావాలని కోరారు. వారసిగుడా చౌరస్తా మీదుగా మహమూద్ గూడ, షాబాద్ గూడ, అక్బర్ హొటల్, శ్రీనివాస్ నగర్, సంజు పురం బార్డర్, మధురానగర్ వరకు ఇంటింటికి ప్రచారం జరిగింది.



## తుర్కపల్లి మండలంలోని గ్రామాల్లో 6గ్యారంటీలను వివరిస్తూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య తుర్కపల్లి మండలంలోని గ్రామలల్లో ప్రతి ఓటరుకు ఆరు గ్యారంటీలను వివరిస్తూ జనాలకు చెప్పడం జరిగింది.ప్రెస్ మీటు లో పాల్గొన్న అభ్యర్థి బిర్లా ఐలయ్య, గుట్ట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ మధుసూదన్ రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్,తదితర కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెసు పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిఆర్ఎస్ లో చేరిక

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లూరి శ్రీకాంత్, బొందుగుల వార్డు సభ్యుడు ఆదివారం రోజు గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి పూర్తిగావలంటే ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెల్పించుకోవడం కోసం బిఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు.



## మృతుడు చందు కుటుంబానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు చందు కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సహకారంతో 10,000 రు.లను అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడే నగేష్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, బత్తిని ఉప్పలయ్య, మురారిషెట్టి మల్లేశం, పంజాల నర్సయ్య, కట్టేకోల హన్మంతు, బొబ్బల అంజి రెడ్డి,ఎద్దు వెంకటేశ్వర్లు ,కానుకుంట్ల యాదగిరి, ఉగ్గే నరేష్,అబ్దుల్ మజీద్, ఎలిమినేటి మురళి, కూరెళ్ల అనిల్, గట్టు రాజు, తొండల అనిల్, పోలేపాకా గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు గట్టు చంద్ కుటుంబ సభ్యులకు పడాల ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేత

### “బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో అందచేత”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోనీ నీరుపేద కుటుంబానికి చెందిన గట్టు చందు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు పడాల ఫౌండేషన్ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిజెపి మండల అధ్యక్షుడు మల్లారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,గజరాజు కాశీనాథ్, బండి ఉప్పలయ్య, బూత్ అధ్యక్షుడు రాగటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు ఇందిరమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకన్న గుప్తా,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : ఆదివారం రోజు ఆలేరు మండలం మంతపురి గ్రామం లో బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మరియు వివాహ కార్యక్రమలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయి

### “కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలంతా ఏకమయ్యారు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో పోచమ్మవాడ,బ్రాహ్మణవాడ, రెడ్డివాడ,కామునికంత, ఇందిరానగర్ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా పేద దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేరుతుందని అన్నారు. గత 9 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఈసారి గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేస్తామని చెప్తున్న మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. డబల్ బెడ్ రూమ్ లో ఇవ్వకుండా ఖాళీ స్థలం ఉన్నవాళ్లకు ఇల్లు నిర్మాణం కొరకు ప్రభుత్వం సహాయం చేయకుండా అన్ని అర్హతలు ఉన్న వితంతు వయోవృద్ధులకు వికలాంగులకు సరైన సమయంలో పెన్షన్లు ఇవ్వకుండా రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దళిత బంధు బీసీ బందు డబల్ బెడ్ రూమ్ లో నిజమైన అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకునే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే పంపిణీ చేశారు తప్ప అన్ని అర్హతలు కలిగి ఉన్న పేద ప్రజలకు పంపిణీ చేయలేదని ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలంతా ఏకమయ్యారని అన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట మహేందర్, నువ్వుల రాజు, గోనె నవీన్, కరకాల పోచయ్య, గోపే బాబు, కొండమడుగు రాము, కరకాల రమేష్, బర్రె క్రాంతి, మల్లేష్, సాయి, మహేష్, కిరణ్, యాదగిరి స్వామి, మల్లేష్, విజయ్, నరేష్, కోటేష్, ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఇందిరమ్మ రాజ్యం రావాలి ప్రజలు సుఖ సంతోషంలో వర్ధిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు

### పట్నం కాంగ్రెస్ఎమ్మెల్యే అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం, ప్రతినిధి నవంబర్19ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కల్వంచ ,శాంతినగర్, పసుమాముల, కుంట్లూరు రాజీవ్ గృహకల్ప, భూదాన్,రావి నారాయణ కాలనీ, తట్టిఅన్నారం, వైయస్సార్ కాలనీ, ఇందు అరణ్య,మత్తు గూడ, ఆర్కే నగర్, మర్పల్లి, జివిఆర్ కాలనీ, హౌసింగ్ బోర్డు లలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మిమహిళలకు ప్రతి నెల రూ. 2,500,రూపాయలు500 కే గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసాప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ. 15,000,వ్యవసాయ కూలీలకు రూ. 12,000,వరి పంటకు రూ. 500 బోనస్ గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం %ం% రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం యువ వికాసం విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు..ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్ చేయూత 4,000 నెలవారీ పింఛను,10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పథకాలను అమలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కొత్త పల్లి జైపాల్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు యాంజల పరమేశ్వరి సంజీవమున్సిపల్ చెర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ చెర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేకర్ రెడ్డి, కౌన్సిలర్లు,మల్ రెడ్డి దీపికా,అనుషా రెడ్డి,మోతే మనెమ్మరామ లింగం, గ్యారాల శ్రీనివాస్ గౌడ్,పబ్బతి లక్ష్మణ్ స్వామి,జోర్కే గీత, శ్రీరాములు, సిద్దంకి కృష్ణారెడ్డి,డివిడి గీత గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శంకర్పల్లిలో జూనియర్ ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు: పామెన భీమ్ భరత్

శంకర్పల్లి: నవంబర్ 19: (వార్త మిర్రర్ న్యూస్): రాష్ట్రంలో, చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శంకర్పల్లి మండల కేంద్రంలో జూనియర్ ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని జన్వాడ, మీర్జాగూడ, ఇంద్రారెడ్డి నగర్, అంతప్పగూడ, సంకేపల్లి, పర్వేద, లచ్చిరెడ్డిగూడ, కచ్చిరెడ్డి గూడ, కొత్తగూడ, గాజులగూడ, లక్ష్మారెడ్డిగూడ, ఆలంఖాన్ గూడెం, చిన్నారెడ్డిగూడ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.శంకర్పల్లి మండల కేంద్రం ప్రధాన చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశికాంత్ ఆధ్వర్యంలో భీమ్ భరత్ ను గజమాలతో ఘనంగా సత్కరించారు. భీమ్ భరత్ మాట్లాడుతూ చేవెళ్ల నియోజక వర్గంలో విద్య, వైద్యం కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తాం. ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసి, అన్ని వర్గాల విద్యార్థులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేకు కృషి చేస్తాం. చేవెళ్ల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తాం. చేవెళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. గత పదిసం వత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం, చేవెళ్లలో కొనసాగిన కుటుంబ పాలన, అవినీతి భూకబ్జాలపై పోరాటం చేస్తాం. దేశఅభివృద్ధి కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ మోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, కాశీనాథ్ గౌడ్, ఇజాస్, సిద్దిక్ శరు, సమీ, మల్లేశం, రజనీకాంత్ గౌడ్, శ్యామ్, ప్రశాంత్, ఇజాస్, శ్రీధర్, బన్నీ, హరికుమార్, ప్రశాంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో తిరుగులేని కారు జోరు

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 19ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఇబ్రహీంపట్నం మండలంలోని జాజొన్ బాయి, మాన్యగూడ, పోల్కంపల్లి, ఎన్ గల్ గూడ, నాగన్ పల్లి, రాయపోలు,నెర్రపల్లి, దండు మైలారం తదితర గ్రామాలలో ప్రజలు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల చౌరస్తాలలో రోడ్ షో నిర్వహించి ప్రసంగించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి.మంచాల మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో ఆదివారం చేరారు.ఎన్ గల్ గూడ, నాగన్ పల్లి గ్రామాల నుండి కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై మరోసారి కారు పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ లో చేరారు. వారికి మంచిరెడ్డి గులాబీల కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఊర్లని అభివృద్ధి చేసిన వారికి ఓటేస్తారా అసలు ఊర్ల పేర్లు తెల్వని వారికి ఓటేస్తరా అని చేసిన అభివృద్ధి అంతా మీ కళ్ళముందే ఉందని మరోసారి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలే ఆలోచించుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలాన్ని అభివృద్ధి చేశాను మరోసారి ఆశీర్వదించమని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్చినుండి 400లకే గ్యాస్ సిలిండర్,రేషన్ కార్డు ఉన్న ప్రతీ నిరుపేద కుంటుంబాలకు సన్నబియ్యం పంపిణి,ఆసరా పెంచన్ 2016 నుండి 5వేలకు పెంపు,3016నుండి 6వేలకు పెంపు, ఇల్లు లేని ప్రతీ నిరుపేద కుంటుంబానికి 120గజాల స్థలం డబుల్ బెడ్ రూం,ప్రతీ నిరుపేద కుంటుంబానికి ఐదులాక్షల బీమా పథకం,వరలక్ష్మి పథకం కింద మహిళలకు 3వేలు పంపిణి కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందని ఇంకా ఎన్నో అద్భుతమైన పథకలను ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిపెస్టోలో పెట్టారని అన్నారు. అభివృద్ధిని వివిధ పార్టీల నుండి బి ఆర్ ఎస్ లో చేరుతున్నారని, కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని గెలపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, పోల్కంపల్లి సర్పంచ్ చెరుకూరి అండాలు గిరి, ఎంపీటీసీ చెరుకూరి మంగా రవీందర్, నందికొండ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్ల దానయ్య, దేరంగుల నరసింహ్మా, గునుకుల మల్లేష్, దొండ వినోద్ రెడ్డి, వల్లపు రాజు, పిఎసిఎస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, రాయపోల్ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి, ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి, దండు మైలారం సర్పంచ్ రమణమోని మల్లీశ్వరి జంగయ్య ఆయా గ్రామాల యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ మేనిఫెస్టో

### అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

### మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 19రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆలోచిస్తున్నారని ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం రోజున ఇల్లంతకుంట మండలములో కందికట్కూరు మాజీ ఎంపిటిసి యాస తిరుపతి,మాజీ ఎంపిటిసి కీసరి కనకయ్య,శ్రీనివాస్న,సుధాకర్ బిఆర్ఎస్ పార్టీని విడి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.దీంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీ పై నమ్మకం పోయి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని రూపొందించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు.మనమందరం సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ లో నియోజకవర్గములో జెండా ఎగురవేసేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు



## యువతకు ఒక్క అవకాశం ఇవ్వండి
## విద్యార్థుల రాజకీయ పార్టీ
## ఎమ్మెల్యే అభ్యర్థి కేతవత్ బాబురామ్ నాయక్

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో ప్రచారం లో భాగంగా విద్యార్థుల రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ బాబు రామ్ నాయక్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల 60 వేల ఉద్యోగం నోటిఫికేషన్ల కోసం పోరాడుతాను అని వారు అన్నారు. దేవరకొండ ప్రజలందరికీ కార్పొరేట్ స్కూల్ హాస్పటల్ లో ఉచిత విద్య వైద్యం అందిస్తాం ఐదు సంవత్సరాలు లోపు ప్రాక్టీస్ అనుభవం ఉన్న న్యాయవాదులకు ప్రతినెల 15 ప్రోత్సాహకం న్యాయవాదులు నేస్తం.అత్యంత వెనుకబడిన ప్రాంతం దేవరకొండను జిల్లాగా ఏర్పడడానికి కృషి చేస్తాను దేవరకొండ గిరిజన యూనివర్సిటీకి నా వంతు కృషి చేస్తాను మెడికల్ కాలేజ్ అదేవిధంగా అగ్రికల్చర్ కాలేజ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేస్తాను దేవరకొండ మంజూరైన మినీ స్టేడియం కోసం పోరాడి మినీ స్టేడియాన్ని నిర్మిస్తానని అని అన్నారు.దేవరకొండ నియోజకవర్గం పెద్ద సమస్య నీటి సమస్య ఈ సమస్యకి ముఖ్య కారణం నక్కల గండి ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడం,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వలన దేవరకొండకు సాగు మరియు తాగు నీటి సమస్యలు అరికట్టగలము అని ఆయన తెలిపారు.నియోజకవర్గంలో ఉన్నటువంటి వారు పరిశ్రమలు లేక పట్టణాలకి వలస వెళ్లడం ఇక్కడి ప్రజలు అదేవిధంగా విద్యార్థులు డిగ్రీలు చదివి పట్టణంలో ఆటోలు నడుపుతూ బతుకుతున్నారు. అదే నాకు ఓటు వేస్తే పరిశ్రమలు తీసుకొస్తానని ఆయన అన్నారు.జరగబోయే ఎలక్షన్లో నను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల తరఫున అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన ఉంటాను అని విద్యార్థి రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడుతున్న పోరాడ తత్వం గల కేతావత్ బాబురామ్ గారు అన్నారు మీయొక్క అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుకి వేసి బాబురామ్ కి అసెంబ్లీకి పంపించగలరని ఆయన కోరారు.



## లక్ష్మి సుజాత గార్డెన్ లో పారిజాత- మనోజ్ కుమార్ ల నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినకిరేకల్ కనపర్తి రోడ్ లక్ష్మీ సుజాత గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పారిజాత- మనోజ్ కుమార్ గౌడ్ ల వివాహ శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ నీళ్ల అశోక్ గౌడ్ రమేష్ బాబు బొమ్మగోనిరమేష్గంగాపురంవెంకన్న నీళ్ల సాయి కృష్ణ గౌడ్ బంధుమిత్రులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ రాజ్యం రావాలి దొంగల రాజ్యం పోవాలి
## చింతపల్లి మండల కేంద్రంలో ముమ్మరంగా కొనసాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

### లిగడపగడపకు 6 గ్యారెంటీలను వివరిస్తున్న సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పార్టీ నాయకులు

వార్త మిర్రర్, చింతపల్లి నవంబర్ 19చింతపల్లి గ్రామం లో హరిజన వాడలో గడపగడపకు ప్రచారంలో భాగంగా స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ముఖ్య నాయకుడిగా ఎంతో శ్రమఓర్పుతో కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపు దిశగా అడుగులు వేస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక నెరవేరుస్తుందని చింతపల్లి గ్రామంలో గడపగడపకు మేనిఫెస్టోను చూపిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి బాలన్నను గెలిపించాలని ఆదివారం ప్రచారం చేయడం జరిగింది.అందులో బాగంగా వ్యవసాయ మార్కెట్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోవిందు రవికుమార్, ఎంపీటీసీ1 సదానందం,చింతపల్లి ఉప సర్పంచ్ సలీం, చింతపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీను, మాజీ ఎంపీటీసీ ఎలిమినేటి నరసింహ్మా, రియాజ్ పాషా, ఎండి జహంగీర్, ఎండి సలీం, సిద్ధిక్ బాబా, అబ్బాస్, ప్రవీణ్, కందుకూరి గిరి, నాగయ్య, గూడెల్లి వెంకటయ్య, మొక్తాల యాదయ్య, కిషన్, గూడెల్లి కోటేష్, మాస్ వెంకటయ్య, బోడ వెంకటయ్య, కాంగ్రెస్ వార్డు సభ్యులు ప్రచారంలో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో జరిగింది.



## దేవరకొండ పట్టణంలో బీఎస్పీ గడప గడప ప్రచారం
## బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో మున్సి పాలిటీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు
## బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహన్

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ :ఎన్నికల ప్రచారంలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహన్ దేవరకొండ పట్టణంలో ప్రచారం నిర్వహించడం జరిగింది.దేవరకొండ పట్టణంలో వివిధ వార్డులో ప్రచారం సందర్భంగా ప్రజలనుదేశించి డాక్టర్ వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ 60 సంవత్సరాల కాంగ్రెస్, 10 సంవత్సరాలు బి.ఆర్.ఎస్ పాలనలో దేవరకొండ పట్టణం ఎటువంటి అభివృద్ధికి నేర్చుకోలేదు. దేవరకొండలో ఇప్పటి వరకు ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, అంతర్గత రోడ్ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేస్తే దేవరకొండ మున్సిపాలిటీని తెలంగాణలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బాంసెప్ అధ్యక్షులు ఏకుల రాజారావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర యాదయ్య ఉపాధ్యక్షులు దున్న బాలకృష్ణ, నియోజకవర్గ మహిళా కన్వీనర్లు సహని లలిత, చేరికల కమిటీ చైర్మన్ కొండ్రపల్లి రమేష్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, ఎన్నికల కన్వీనర్ కామేపల్లి సైదులు, బీ.వి.ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ భరత్ కో కన్వీనర్ పోలే బాలకృష్ణ నేరేడుకొమ్ము కన్వీనర్ మధు, డిండి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ జుట్టు సతీష్, సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం చరణ్ తేజ్, ప్రజా గాయకుడు ఆరెకంటి జగన్, ఎస్.ఎస్.యు. ప్రధాన కార్యదర్శి ఇంజమురి అనిల్, నాయకులు మురళి, నితిన్, అజయ్ రెడ్డి, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు



## పులిగిల్లలో కారు గుర్తు విస్తృత ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 19 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోసం గడప గడపకు తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోసం వారు చేసిన అభివృద్ధి పనులు అంతా ఇంత కావని, తెలంగాణ రాక ముందు తెలంగాణ ప్రజల పరిస్థితి దుర్భర స్థితిలో ఉన్నదని, కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ మేలైన పథకాలతో నిరుపేదలు తమ బ్రతుకులను బాగు చేసుకోగలిగారు,అందుకే మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని వారు ఓటర్ మహాశయులను విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ఎల్లయ్య,ఉప సర్పంచ్ పైళ్ళ రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ మల్లేష్,బండారు యాదయ్య,బొబ్బల కృష్ణారెడ్డి, కొలను రాంరెడ్డి, ఆలేటి కొండల్ వడ్డేమాన్ శ్రీనివాస్, ఎడ్ల మల్లారెడ్డి,పల్లేర్ల బిక్షపతి,నక్కల నరేందర్ రెడ్డి,నక్కల అనిల్ కుమార్ రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందచేసిన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ :ఆపదలో ఉన్నామంటూ ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ సభ్యులకు సమాచారం ఇచ్చిన వెంటనే పందిరి వెంకన్న-జ్యోతిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సందర్భంగా12500/- ఆర్థిక సహాయం.పెద్దవూర మండలం నాయననుకుంటా గ్రామానికి చెందిన విజయలక్ష్మి వీరికి నలుగురు ఆడపిల్లలు ఒక అమ్మాయికి ఆడపిల్ల పుట్టి నాలుగు రోజులకే బ్రెయిన్ ట్యూనర్ వ్యాధి తో బాధపడతూ హైదరాబాద్ లోని ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటూ ఇప్పటివరకు మూడు లక్షల ఖర్చు అయినవి ఇంకా పెద్ద మొత్తంలో అమౌంట్ కావాలని డాక్టర్లు తెలుపగా వెంటనే ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సోషల్ సర్వీస్ సభ్యులకు ఫోన్ చేసి ఆర్థిక సహాయం అందించాలని కోరగా వెంటనే 12,500/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పందిరి వెంకన్న జ్యోతి కొమ్మినేని అంజనేయులు మల్లిక విజయలక్ష్మి నీలిమ అరుణ మంజు తదితరులు పాల్గొన్నారు...



## కూరెళ్ళలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడపకు ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గడపగడపకి ప్రచారంలో భాగంగా భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆలేరు ముద్దుబిడ్డ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుమహిళలు, వివిధ సంఘాల పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## ప్రచారంలో దూసుకుపోతున్న రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్న రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ జడ్చర్లరాజాపూర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు రాత్రనక పగలనక ప్రచారం నిర్వహిస్తూ ఎట్టి పరిస్థితుల్లో ఎన్నైనా ఎమ్మెల్యే గా లక్ష్మారెడ్డి ని గెలిపించుకోవాలని వారు గట్టి నిర్ణయం తీసుకొని ప్రచారం అలాగే రాజాపూర్ గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూఎవరు ఎన్ని కుట్రలు పన్నినా జడ్చర్ల లో బీఆర్ఎస్ విజయం ఖాయమన్న రాజాపూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని గ్రామ సర్పంచ్ బచ్చిరెడ్డి ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ హనుమగళ్ల నరసింహులు మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతినెల 3 వేల రూపాయలు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చర్ల కోల లక్ష్మారెడ్డిని అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని మన గ్రామానికి కూడా అధిక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడతామన్నారు, మాజీ ఎంపీపీ హనుమగల నరసింహులు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లె శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ అల్లె తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్ బేగ్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయకుమార్, మాజీ ఏఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్,వార్డు సభ్యులు వనపర్తి సత్తయ్య, అచ్చయ్య, దస్తగిరి, పొలముని లింగం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లెపాగ రామకృష్ణ, కిషన్ జి, కెసిఆర్ సేన అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, భీమగల్ల నర్సిములు, బైండ్ల నరసింహ, నజీమ్ నవీన్, పాలకొండ వెంకటయ్య, హరీష్,కల్లేపల్లి మహేష్, మంగలి యాదగిరి, బోడ శ్రీకృష్ణ, కడల ఆంజనేయులు, గిరి,నరేష్, ఫయాజ్, రాఘవులు, రాజు, కే శ్రీను,మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



మందమర్రి, నవంబర్ 19, వార్త మిర్రర్:- దేశ స్వాతంత్ర్య సమరయోధురాలు, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహ్వాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఆయన సతీమణి రాణి పిహ్వాల్ తో కలిసి, లక్ష్మీ బాయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉత్తర భారత దేశంలోని ఝాన్సీ రాజ్యానికి మహారాణిగా పరిపాలన కొనసాగిస్తూ, ఆంగ్లేయులతో జరిగిన మొదటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి ప్రముఖ పాత్ర పోషించిందని వివరించారు. బ్రిటిష్ పాలనలో ఝాన్సీకీ రాణిగా పేరుగాంచి,జోన్ ఆఫ్ ఆర్క్ గా దేశ చరిత్రలో గొప్ప వ్యక్తిగా ఆమె నిలిచారని కొనియాడారు. నడుముకు తన దత్తపుత్రుడిని కట్టుకొని, శత్రు సేనాలపై భీకర పోరాటం చేసి, బ్రిటిష్ సైన్యం వెన్నులో వణుకు పుట్టించిన వీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి అని,నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని, సమస్యలపై పోరాటం చేయాలన్నారు.



## యువకులు స్వశక్తి తో ఎదగాలి ఫ్రెండ్స్ చాయ్ షాప్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్లయువకులు స్వశక్తితో ఎదుగుతూ సమాజంలో రాణించాలని, భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారిపై ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఆనంద్, మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ చాయ్ షాపును అభిమన్యు రెడ్డి ప్రారంభించారు.షాప్ ను ప్రారంభించిన అనంతరం ఆయన టీ తాగి నూతనంగా టి షాపును ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు. చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని షాప్ యజమానులైన ఆనంద్, మహేష్ కి అభిమన్యు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ సభ్యులు శేఖర్ గౌడ్, జర్నలిస్ట్ మహేష్ టీ తాగి వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ముదిరెడ్డిపల్లి సర్పంచ్ పెంటయ్య, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, రాయపల్లి సర్పంచ్ గంగాధర్ గౌడ్, బీబీనగర్ సర్పంచ్ గోవిందు నాయక్, నర్సింగ్ తండా సర్పంచ్ తనయుడు నరసింహ నాయక్, ఉప సర్పంచ్ మహిపాల్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500వందలకే వంట గ్యాస్ అందిస్తాం-బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐలయ్య ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. మండలంలోని చోక్లా తాండ,పిర్య తండా,రుస్థాపురం,సూఖ్య తాండ,పెద్దతాండ,జైలు బాయి తాండ,బాబుల నాయక్ తాండ,రాంపూర్,సంగ్య తాండ, జైతురం తాండ, మామిడికుంటా, మల్కాపూర్, బిల్య,జగ్య తాండ,బద్ధు తాండ, ముల్కలపల్లి గ్రామాల్లో బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో గిరిజనులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అలేరు మండలం కొల్లూరు గ్రామం,తుర్కపల్లి మండలం వెంకటపురం గ్రామం నుండి తుర్కపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోపాలపురం సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకుడు పూలపల్లి వెంకటేష్ యాదవ్ గోపాలపురం గ్రామ ఉపసర్పంచ్ చిక్కుడు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సమావేశంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై సంచలన ఆరోపణలు చేసిన పూలపల్లి వెంకటేష్ యాదవ్.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15,000 రూపాయలు,వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్,ఇస్తామని.ఇలా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం, చేయుత, పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని తెలిపారు.



## జువ్వాడి నరసింగరావు పై ధర్మపురి అరవింద్ వాక్యాలు అహంకారపురితంగా ఉన్నాయిలికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జా రపు శ్రీనివాస్

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 19:మెట్ పల్లి పట్టణంలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ జువ్వాడి నర్సింగా రావుపై చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెజరపు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చాలా బీదోడు అని మాట్లాడారని,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బీదల పార్టీ అని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల అభిమానాన్ని జీర్ణించుకోలేకనే అసంబద్ధ వాక్యాలు చేస్తున్నారని అన్నారు. అరవింద్ మాట్లాడిన మాటలను చూస్తే ఈటీవీలో వచ్చే జబర్దస్త్ కామెడీ షోలో వచ్చే వాక్యాల మాదిరి ఉన్నాయాన్నారు.నీకు ఈ ప్రాంతం పై ఎటువంటి అవగాహన లేదని,నీతీరు చూస్తే పక్క రాష్ట్రంలోని కర్ణాటకలో దేవ గౌడ్ వచ్చి దేశానికి ప్రధానమంత్రి అయినట్టు ఇక్కడ నువ్వు టికెట్ తీసుకున్నావ్ అని అన్నారు.ఇక్కడ వచ్చి జువ్వాడి నరసింగ రావు ఓడిపోతున్నాడని నేను గెలుస్తున్నానని అంటున్నావ్వు, నువ్వు నూటికి నూరు శాతం గెలిచే అవకాశాలు లేవని అన్నారు. గతంలో గమనిస్తే బీజేపీ పార్టీకి 2014లో ఓట్లు వచ్చాయని,2018లో 15 వేల ఓట్లు వచ్చాయని అన్నారు.మా కాంగ్రెస్ పార్టీకి 2018లో 54వేల ఓట్లు తీసుకువచ్చామని,ఈ కోరుట్ల ప్రాంతం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు కంచుకోట లాగా ఉంటుందన్నారు. నువ్వు ఓడిపోతాననే భావనతోని ప్రస్టేషన్లో మాట్లాడుతున్నావని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నిన్ను గమనిస్తున్నారని అన్నారు.నీవల్ల ఇక్కడ కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,నీకు ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదని అన్నారు. జువ్వాడి నర్సింగరావు పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని అన్నారు. బెజ్జరాపు శ్రీనివాస్ అనే నేను 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి నిజాయితీగా, నిబద్ధతతో పని చేస్తున్నాను,ఈసారి కోరుట్ల నియోజకవర్గంలో నీమీద 20వేల ఓట్ల మెజారిటీ రాకుండా ఒక్క ఓటు తక్కువ ఉన్న నేను రాజకీయ సన్యాసం చాలెంజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ, మెట్ పల్లి మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, మెట్ పల్లి పట్టణ కార్యదర్శి కంబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలమోని లక్ష్మయ్య మరణం కుర్మేడు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### పాండురంగ భజన మండలి కన్నీటి వీడ్కోలు

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 19చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒకటవ మాజీ వార్డు మెంబర్ పోలమొని లక్ష్మయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ గౌని జంగయ్య గౌడ్ అన్నారు. పాండురంగ భజన మండలినీ ముందుండి ఆటపాడలతో భజనలతో దేవాలయ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని, గ్రామంలో ప్రజలను అలరిస్తూ పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన వ్యక్తి తుది శ్వాస విడచడం బాధాకరమని ఆదివారం గ్రామప్రజలు కన్నీటి వీడుకోలు పలికారు. కుర్మెడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ కుర్మేటి బజార్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, హరి నాయక్, ఉపసర్పంచ్ పెంటమల్ల జంగయ్య, మాజీ ఉప్ సర్పంచ్ బుర్రి వెంకటేష్, ఉప్పు శేఖర్, నాదిరి మల్లేష్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గౌను సత్తయ్య, వైస్ చైర్మన్ నాదిరి సత్యం, గజ్జ శివ రాజు, చిక్కొండ రాజమ్మ,చిక్కొండ సాయికుమార్, అయోధ్య రాములు, మంజుల జంగయ్య, వి.జంగయ్య, పార్వతమ్మ, జంగయ్య, రాములమ్మ, గౌడ సంఘం అధ్యక్షుడు గౌని రవి గౌడ్, గౌనీ రాములు, కుర్మెడ్ పెద్ద నాయకులు పోచయ్య, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 19అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కోహెడ గ్రామంలో మార్నింగ్ వాక్ లో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.



## బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు చేసింది ఏమి లేదు రాష్ట్ర ప్రజలు మెత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

చిట్యాల వార్తా మిర్రర్ :చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరాగ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా వీరేశంమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ అందరి ఆశీర్వదం తీసుకోవడానికి మీ గ్రామానికి రావడం జరిగిందిరాష్ట్రం ప్రజలు మెత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు బిఆర్ఎస్ పాలనలో పేద వాళ్లకు, తెలంగాణ ఉద్యమకారులకు చేసింది ఏమి లేదుఈ 10 సంవత్సరాలో ఒకరికి కూడ రేషన్ కార్డులు మంజూరు చేయలేదు సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి లబ్ది పోందేలా చేస్తాం నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి, తప్పకుండా మీ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాటం వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు



## కల్వకుర్తి లో తండ్రి గెలుపు కోసం తనయుని ప్రచారం::కసిరెడ్డి కృష్ణ వంశీధర్ రెడ్డి

### కసిరెడ్డి నారాయణ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించండి మి అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేయండి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19మీ ఇంటి బిడ్డగా వస్తున్నా.కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి గని గెలిపించాలని .అభ్యర్థి తనయూడు కృష్ణ వంశీధర్ రెడ్డి. ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి కోరారు,ఆదివారం తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో నారాయణ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేయబోనున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు మేలు చేసే విదంగా ఉన్నాయన్నారు.కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రజలకు సేవ చేయడం కోసమే మీ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు.ఎల్లపుడు మీ వెంటే నారాయణ రెడ్డి అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా.ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలుకుతాడాని కసిరెడ్డి కృష్ణ వంశీధర్ రెడ్డి.మాధవి రెడ్డి అన్నారు,జగమంత కుటుంబం మా నారాయణ రెడ్డి కుటుంభామని. ఏ కులానికి,ఏ మతాన్నీ కూడా తక్కువ చేయకుండా అన్ని మతాలు. కులాల వారిని కులుపుకుని పోయే ఏకైక కుటుంభం నారాయణ రెడ్డి దని వారు అన్నారు.



## కేసిఆర్ పాలనలో మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పుల పాలు బాల్క సుమన్ కు ప్రజల సేవ కన్నా ఇసుక దందానే ముఖ్యం చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి

మందమర్రి,నవంబర్ 19, వార్తమిర్రర్:–తెలంగాణ రాష్ట్రం రాకముందు 60 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం 9ఏళ్ల కేసీఆర్ పాలనలో ఆరు లక్షల కోట్లు అప్పుల రాష్ట్రంగా మార్చాడని చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల పాలైన చెన్నూరు ప్రాంతానికి ముఖ్యమంత్రి కేసీఆర్,స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసింది ఏమీ లేదని ఆరోపించారు. చెన్నూరు ప్రాంతానికి దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రాలేదని విమర్శించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, లక్షల కోట్ల ప్రజాధనాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దోచుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ కు ప్రజాసేవ కన్నా ఇసుక దందానే ముఖ్యమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పోరం,పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే కనీసం పరామర్శకు రాని ఎమ్మెల్యే బాల్క సుమన్ అని ఎద్దేవ చేశారు.చెన్నూరుకు రాకముందు రెండు జతలతో వచ్చానని చెప్పుకున్న బాల్క సుమన్ కు కోట్ల రూపాయలు ఆస్తి ఎక్కడిదని ప్రశ్నించారు. తనపై 100 కేసులను చెప్పుకున్న సుమన్ చెన్నూరు యువత పై అక్రమ కేసులు పెట్టించాడని ఆరోపించారు. నక్కలపల్లి ఫ్లైఓవర్ పనులు పూర్తి కాలేదని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన యువకుల్ని అరెస్టు చెయ్యించాడని, ఉద్యమకారుడని చెప్పుకునే బాల్క సుమన్ ప్రజల సమస్యలు వినడని,అలాంటి వ్యక్తిని ఓడించాలని పిలుపునిచ్చారు. 1000 కోట్లతో అభివృద్ధి చేశామన్న బాల్క సుమన్ గ్రామంలో సరైన రోడ్లు వేయించలేకపోయాడన్నారు.సింగరేణి నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లించి, దోచుకున్నాడని ఆరోపించారు. తన హయాంలో, తన అన్న గడ్డం వినోద్ హయాంలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకొని, ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యలు తీరుస్తారని హామీ ఇచ్చారు.సేవ భావంతో నియోజకవర్గంలో 600 బోర్ వెల్స్ వేయించానని తెలిపారు. సందర్భంగా పొన్నారం గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు వివేక్ వెంకటస్వామి దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు.పొన్నారం నుండి బస్సు సౌకర్యం లేక కళాశాలలకు వెళ్లడం కష్టంగా ఉందని,బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.బిఆర్ఎస్ నాయకులు ఎన్నిసార్లు చెప్పినా ఎవరు పట్టించుకోలేదని ఆరోపించారు.స్పందించిన వివేక్ వెంకటస్వామి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బి ఆర్ యస్ లో చేరిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 19జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల భూషణ్ రావు పేట గ్రామంలో ఆదివారం రోజున రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి సమక్షంలో గ్రామ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావు గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని బి ఆర్ ఎస్ పార్టీ లో చేరగా వారికి బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన లోక బాపు రెడ్డి.



## నిజమైన వైఎస్సాఆర్ టిపి శ్రేణులు పార్టీలోనే ఉన్నారు

మందమర్రి, నవంబర్ 19, వార్త మిర్రర్:–నిజమైన వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ పార్టీలోనే ఉన్నారని పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుద్దాల ప్రభుదేవ్ లు స్పష్టం చేశారు.ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, వైఎస్సార్ టిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరి, నేడు తన ఉనికిని చాటుకోవడానికి పార్టీ నుంచి బిఆర్ఎస్ లో భారీ చేరికలు చేరారని అబద్ధం ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పార్టీ వారికి సముచిత స్థానాన్ని కల్పించినప్పటికీ పార్టీ కష్ట కాలంలో ఉంటే వారు పార్టీ మారి,పార్టీని ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదన్నారు.పార్టీపై అందరికీ నమ్మకం ఉందని, వైఎస్సార్ కుటుంబం అంటే ప్రేమ ఉందని తెలిపారు. పార్టీ అధినేత్రి షర్మిల ఆదేశాల మేరకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ టిపి మద్దతు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి తెలుపుతూ,కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఓరం కవిరాజు, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఎండీ జావీద్,కాసీపేట చరణ్,జై చందర్ పాల్గొన్నారు.



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 19యాదగిరిగుట్ట దేవస్థానం కళ్యాణ మండపం లో ఆదివారం జరిగిన వివాహానికి హాజరై ఇందూరి శ్రీనివాస్, భువనేశ్వరి వధూవరులను ఆశీర్వదించిన లయన్ కె.వి.రమేష్ రాజు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ కతం

**రైతుబంధుకు రాంరాం మోసపోతే గోసా పడతాం**

**ఆలోచించి ఓటు వేయాలి**

**మీ ఓటు ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్తును మీ భవిష్యత్తు నిర్ణయిస్తుంది**

**జైపాల్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్**



.కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 19 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటు కతం అవుతుందని . రైతుబంధుకు రాంరాం పెడతారని సీఎం కేసీఆర్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షత నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకి ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య ముఖ్యఅతిథి హాజరయ్యారు అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో ఉమ్మడి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులతో సాగునీరు తాగునీరు లేక కరెంటు కష్టాలతో తెల్ల డిల్లారన్నారు, పాలమూరు ప్రజలు బ్రతుకుతెరువు లేక వలసలకు వెళ్లే వారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం . రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చి పేద రైతుల జీవితాల్లో వెలుగులు వచ్చాయి అన్నారు. నూతన పారిశ్రామిక విధానంతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు, ఐటీ రంగం ఎంతో అభివృద్ధి చెందింది అన్నారు,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలు కట్టిన పనులతో రైతుబంధు ఇస్తున్నారని అంటున్నారని రైతుబంధు నిధులు ఇవ్వడం తప్ప రైతుబంధు ఇవ్వడం వేస్తా ప్రతిపక్ష నాయకుల మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలిస్తే ప్రస్తుతం వస్తున్న రైతుబంధు 10000 నుంచి 16 వేలకు పెంచుతాం తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తుంటే స్వయానా కాంగ్రెస్ పి సి సి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అనడం ఎంతవరకు సమంజసం అన్ని ఆయన ప్రశ్నించారు, రైతులు త్రీ హెచ్ పి మోటర్ టెన్ హెచ్పి మోటర్ వాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు, ఒకప్పుడు దరిద్రానికి నిలయంగా ఉన్నా కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ హాయంలో 90000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో 1,50,000 ఎకరాలకు సాగునీరు తాగునీరు అందుతుందని దీనితో కల్వకుర్తి నియోజకవర్గం పాడి



పంటలతో తులతూగే అవకాశం ఉంటుందన్నారు,ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని బలవంతంగా ఆంధ్రాలో కలిపింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రలో కల్వద్దని ఉద్యమం చేసిన నాయకులను కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 40 తండాలను గ్రామపంచాయతీలు చేశామని అన్నారు. ఎన్నో ప్రధానంగా పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపియాలి అన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ధరణి తీసివేసి బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నాయకులు బట్టి విక్రమార్కనడం ఇంతవరకు సమంజసం అన్నారు. ధరణి తీసేస్తే రైతుబంధు రైతు బీమా డబ్బులు ఎలా ఇస్తారు. ధరణి తీసేస్తే ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుందని దళారుల రాజ్యం మళ్ళీ వస్తుందని ఆయన పేర్కొన్నారు.మోసపోతే గోస పడతామని కాకుండా ఆలోచించి ఓటు వేయాలన్నారు. మీ ఓటు రాబోయే ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్తు మీ భవిష్యత్తు నిర్ణయిస్తుందన్నారుదళితులను ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టామన్నారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతుబంధుకు రాంరాం కరెంటు ఖతమవుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గానికి ఫార్మాసిటీ వస్తుందన్నారు. నిరంతరం ప్రజల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల నాయకుడైన జైపాల్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు, బీసీ నాయకులకు టికెట్ రానిచోట రాకనే పాయె వచ్చినచోట ఉడగొట్టడం కరెక్ట్ కాదు అన్నారు. ఒకసారి బీసీ నాయకులు ఆలోచన చేయాలన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందించిన మెమొరండంలోని ప్రతి అంశాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేరుస్తానన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇన్చార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, అమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, డి సి సి బి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మండలం జెడ్పిటిసి దశరథ్ నాయక్, ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి (ఎల్ ఎన్ రెడ్డి), తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, మండల నాయకులు అర్జున్ రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఖలీల్,ఉప్పసర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మకొండ రాజు, వస్పుల సాయిలు, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొమ్ము ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ చాంద్ పాషా, ఎనుమల్ల రమేష్, వస్పుల రంజిత్ కుమార్, చలి చీమల సతీష్, గుజ్జరి గోపి, కర్రే సుదర్శన్, బొల్లు గణేష్, రేపని శివ, హైమద్ పాషా, ఎడవల్లి రమేష్, గుండమల్ల రాములు, సైదుల్ గౌడ్, ఇస్మాయిల్, అబ్బు, హనీప్, అప్సర్, పాల్గొన్నారు



## కట్లేకుంట గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తలు రాత్రివేళలో ప్రచారం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్19:జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో ఆదివారం రోజున పగలు రాత్రి అను సమయం చూడకుండా కేడీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపల్లి రమేష్ రెడ్డి మరియు మేడిపల్లి మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే హైమత్ వీరి యొక్క అనుచరులు కలసి కట్లకుంట గ్రామంలో గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని కెసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడే లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశాడని గ్రామంలో ప్రచారం నిర్వచించి మన వేములవాడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కె డి సి బ్యాంక్ డైరెక్టర్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, మేడిపల్లి మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే హైమత్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# అభివృద్ధే మన కులం.. సంక్షేమమే మన మతం

## అభ్యర్థి మాధవరం కృష్ణారావు డివిజన్‌లో రోడ్ షో

బాలానగర్, నవంబర్ 19 : అభివృద్ధే మన కులం.. సంక్షేమమే మన మతం.. అనే నినాదంతో అభివృద్ధి చేపట్టి నిరూపించినట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు బొట్టు పెట్టి హారతిచ్చి, స్వాగతం పలికి పూలమాలలు వేసి నీరాజనాలు పలికారు. మహిళా కళాకారులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆళరించాయి. డప్పుల ధరువులు ఔరా అని పించాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రవీరందర్‌రెడ్డి డప్పు కళాకారులతో కలిసి డప్పు కొట్టి చూపరులను ఆకర్శించారు. ఫిరోజ్‌గూడలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిలు పూలమాలలు వేసి వేలాది మందితో కలిసి రోడ్‌షో ప్రారంబించారు. ఫిరోజ్‌గూడ, గీతానగర్, నవజీవన్‌నగర్, వినాయక్‌నగర్, గణేశ్‌నగర్, సాయినగర్, చెరబండరాజుకాలనీ, రాజుకాలనీ, బాలానగర్ కనకదుర్గ ఆలయం మీదుగా కోమటిబస్తీ, శ్రీశ్రీనగర్, ఇందిరానగర్, రాజీవ్‌గాంధీనగర్ లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాతనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాందూరి నరేంద్రాచార్య, మందడి సుధాకర్‌రెడ్డి, పంజా రాంచందర్ ముదిరాజ్, ఎండీ ఖాజా, శంకర్‌గౌడ్, నర్రా దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, బీఎన్ స్వామి, ప్రేం కుమార్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి ప్రధాన్యతా..

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రధాన్యతనిస్తుందని మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో మైనార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయనతో పాటు డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లా పేరుతో మోతినగర్ డివిజన్‌ను అల్లాపూర్ డివిజన్‌గా మార్చి వేయించినట్లు తెలిపారు. మైనార్టీల ఫంక్షన్‌హాల్ కోసం స్థలం కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గౌస్, కూకట్‌పల్లి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, ఓల్డ్‌బోయిన్‌పల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జహంగీర్ పాల్గొన్నారు.



## హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పొన్నం ప్రభాకర్ ప్రచార కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న స్పీచ్

## పొన్నం ప్రభాకర్ అన్న 50 వేల మెజారిటీతో గెలుస్తాడు

భీమదేవరపల్లి : వార్త మిర్రర్ ప్రతినిధి 19 నవంబర్ భీమదేవరపల్లి: డిసెంబర్ 3 తర్వాత భిఆర్ఎస్ అస్థికలను గోదావరిలో కలపడమే.... కెసిఆర్ పథకాలన్నీ చచ్చిన తర్వాత వచ్చేవే... బ్రతికున్నప్పుడు ఏమి రావు డబుల్ బెడ్ రూమ్ రూములు కట్టిస్తానని ఊరుకో స్మశాన వాటికి కట్టించాడు వేలకు వేలు కేసీఆర్ ప్రభుత్వం కరెంట్ బిల్లులు వసూలు చేస్తుంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి ప్రభుత్వంపక్కనున్న సిద్దిపేట గజ్వేల్ నియోజకవర్గాలు చాలా అభివృద్ధి చెందాయి హుస్నాబాద్ ఎందుకు అభివృద్ధి కాలేదు. హుస్నాబాద్ అంటే సెంటిమెంట్ అంటాడు హుస్నాబాద్ ను సారాజ్యం లాగా మార్చేశారు హుస్నాబాద్ నియోజకవర్గం సర్వనాశనం చేశారు స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అన్న పార్లమెంటులో మాట్లాడేటప్పుడు చూసాం అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే ఎప్పుడైనా మాట్లాడేటప్పుడు చూశారా?కాలువల తో నీళ్లు వచ్చినప్పుడు కరెంటుతో ఏం పని?గౌరవెల్లి భూ నిర్వాసితులకు అందించిన నష్టపరిహారం చాలా తక్కువ కేసీఆర్ నీ ఫామ్ హౌస్ దగ్గర రూ.5 లక్షల కు ఎకరం ఇస్తావా?ఆడబిడ్డలని కూడా చూడకుండా. జైలుకు పంపిన ఘనత స్థానిక ఎమ్మెల్యే దిఎమ్మెల్యే సతీష్ దండం.... హుస్నాబాద్ ప్రజల ప్రాణగండం.



## భవన నిర్మాణం, ఎలక్ట్రిషన్ కార్మికుల మద్దతు బిఆర్ఎస్ కే

మందమర్రి, నవంబర్ 19,వార్త మిర్రర్:-జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు అభ్యర్థి బాల్క సుమన్ కే పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సంపూర్ణ మద్దతు ఉంటుందని సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బాల్క సుమన్ కు వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాల్క సుమన్ హాజరై, తనకు మద్దతు తెలిపిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భారీ సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు,ఎలక్ట్రిషన్ సంఘం నాయకులు,కార్మికులు,బిఆర్ఎస్,టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొండకల్ గ్రామంలో బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం ఇంటింటి ప్రచారం

శంకర్‌పల్లి: నవంబర్ 19: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో బిజెపి అభ్యర్థి రత్నం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ కొండకల్ గ్రామంలో వంద ఫీట్ల రెడియల్ రోడ్డులో ఉన్నత పాఠశాలను తీసివెయడం జరుగుతుంది. పాఠశాలను తిసివెస్తె విద్యార్థులు ఎక్కడ చదువుకుంటారు అని అన్నారు. తెలంగాణ వస్తే ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని అధికార పార్టీ చెప్పింది కాని ప్రతి ఇంటికి ఉద్యోగం వచ్చిందా అని రత్నం ప్రశ్నించారు? చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగడం ఖాయమన్నారు. అనంతరం కొండకల్ గ్రామ వివిద పార్టీ నాయకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ నాయకులు, ప్రతాప్ రెడ్డి, రాములు గౌడ్, బద్దం రాంరెడ్డి, పర్వేద మైసైయ్య , శ్రీకాంత్, వినయ్, జిథు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అంటేనే రాక్షస పాలన: బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

చేవెళ్ల: నవంబర్ 19: (వార్త మిర్రర్ న్యూస్) బిఆర్ఎస్ అంటేనే అవినీతి, రాక్షస పాలన అని బిజెపిజాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. ఆదివారంచేవెళ్ల మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జేపి నడ్డా మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఫలితాలు ప్రజలకు అందలేదని, తెలంగాణ వచ్చాక సీఎం కెసిఆర్ కుటుంబానికే లబ్ధి జరిగిందన్నారు. ఈనెల 30న కెసిఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ధారించేవన్నారు. తెలంగాణఅభివృద్ధి కోసం ప్రధాని మోదీ అధికంగా నిధులు కేటాయించారన్నారు. చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను జేపీ నడ్డా కోరారు. చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరవేసి, ప్రధాని మోడీకి ఎమ్మెల్యే సీటును బహుమతిగా ఇవ్వాలన్నారు. సభలో ఐదు మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడు చేనేత నాయకుడిపై బిఆర్ఎస్ ఇన్చార్జి దొర దాడి

**బీసీ నేతపై దొర దాడి మతలబు ఏమిటి.**

**కందకం కబ్జా 1700 వందల గజాల భూ వివాదము**

**రాచకొండ గుప్త నిధుల తవ్వకాల వివాదమా**

**రాచకొండ శివాలయం అభివృద్ధి కమిటీ వివాదమా.**

**గ్రామంలో బీసీ నాయకుల అణచివేత ధోరణి నా.**

వార్త మిర్రర్, యాదాద్రి భువనగిరి ప్రతినిధి:సంస్థాన్ నారాయణపుర్ గ్రామంలో మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు చేనేత నాయకుడు రాచకొండ అభివృద్ధి రాచకొండ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి వివేకానంద యువకేంద్ర ప్రధాన కార్యదర్శి బీసీ నాయకుడిగా పేరు ఉన్న నాయకుడిపై బిఆర్ఎస్ పార్టీ తన అనుచర గణంతో దాడి చేయడంపై వార్త మిర్రర్ రేపటి సంచికలో ప్రత్యేక కథనం.,!

# నగరాభివృద్ధి బీఆర్ఎస్ ఘనతే: మంత్రి తలసాని

అమీర్‌పేట్, నవంబర్ 19 :నగరాభివృద్ధి బీఆర్ఎస్ ఘనతేనని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొ న్నారు. నగర ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు బీఆర్ఎస్ సర్కార్ పెద్దపీట వేసిందన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో నగరం లో పెద్ద ఎత్తున ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, మెట్రోరైల్ విస్తరణతో పాటు వరదల నియంత్రణకు సైతం ఎస్ఎన్‌డీపీతో సమగ్రమైన ప్రణాళికలు రచించి నగరానికి కొత్తరూపును తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లదేనన్నారు. ఫలితంగా అనేక బహుళ జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు హార్డ్‌వేర్ కంపెనీలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆస్పత్రులు, విద్యాసంస్థలు, అత్యుత్తమ స్థాయి నిర్మాణ సంస్థలు నగరానికి తరలి వచ్చాయన్నారు. దీంతో యువతకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో నగరాన్ని అన్ని విధాలుగా అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లదేనన్నారు. కాగా, ఎస్ఆర్‌నగర్ నివాసితుల సంఘం, శాంతిబాగ్ అపార్ట్‌మెంట్స్ నివాసితుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సదస్సుల్లో ఆయన మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి



తలసాని మాట్లాడుతూ గడిచిన తొమ్మిదన్నరేండ్లలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చక్కటి సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థలను తీర్చిదిద్దామన్నారు. కాగా, సనత్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో మంత్రి తలసాని పాల్గొన్నారు.



# రవితేజ హిందీ సినిమా

టాలీవుడ్ నుంచి మరో హీరో బాలీవుడ్‌కు వెళ్తున్నారు. మాస్ హీరో రవితేజ హిందీలో నేరుగా సినిమా చేయబోతున్నాడని సమాచారం. రవితేజ నటించిన 'విక్రమార్కుడు', 'కిక్' వంటి సినిమాలు హిందీలో రీమేక్ అయ్యాయి. ఆయన ప్రతి తెలుగు సినిమా హిందీ డబ్‌తో ఉత్తరాది టీవీల్లో ప్రదర్శితమవుతుంటుంది. ఇలా రవితేజ అక్కడి ప్రేక్షకులకు పరిచితమే. రవితేజ బాలీవుడ్ డెబ్యూ మూవీ మల్టీస్టారర్‌గా తెరకెక్కనుంది. ఈ చిత్రంలో వరుణ ధావన్ మరో హీరోగా నటిస్తారని తెలుస్తున్నది. ఈ చిత్రాన్ని దగ్గుబాటి రానాతో కలిసి దర్శక నిర్మాత కరణ్ జోహార్ నిర్మిస్తారట. ఈ చిత్రాన్ని రూపొందించే బాధ్యతలు టాలీవుడ్ దర్శకుడే తీసుకుంటారని చెబుతున్నారు. ఇప్పటికే తెలుగు నుంచి రామ్‌చరణ్, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ స్ట్రైట్ బాలీవుడ్ చిత్రాలను ప్రకటించారు. వీరి వరుసలో చేరబోతున్నారు రవితేజ.



# షాహిద్ సినిమా నుంచి రొమాంటిక్ పోస్టర్

ఐదేళ్ల క్రిందట వచ్చిన అర్జున్ రెడ్డి టాలీవుడ్ రూపు రేఖల్ని మార్చేసింది. శివ తర్వాత టాలీవుడ్ సినిమాను మలుపు తిప్పిన సినిమాగా అర్జున్ రెడ్డి నిలిచింది. ఇక ఇదే సినిమాను మూడేళ్ల క్రిందట సందీప్, షాహిద్ కపూర్‌తో తెరకెక్కించాడు. అక్కడ కూడా తిరుగులేని విజయం సాధించింది. అప్పటివరకు షాహిద్‌కున్న క్రేజ్ ఈ సినిమాతో డబుల్ అయింది. సోలోగా వంద కోట్ల మార్క్ దాటని షాహిద్‌ను ఏకంగా మూడొందల కోట్ల క్లబ్‌లో నిలబెట్టింది. ఈ సినిమా సక్సెస్‌తో షాహిద్ పారితోషికం కూడా రెట్టింపు అయింది. ఆ తర్వాత మళ్లీ జెర్సీ రీమేక్ చేశాడు. అయితే అది బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. విమర్శకుల ప్రశంసలు పొందినా.. కమర్శియల్‌గా డిజాస్టర్‌గా మిగిలింది.ప్రస్తుతం షాహిద్ రెండు సినిమాలను సెట్స్ మీదుంచాడు. అందులో జియో స్టూడియోస్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న రొమాంటిక్ డ్రామా ఒకటి. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేసింది. బైక్‌పై ఒకరిపై ఒకరు కూర్చున్న రొమాంటిక్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. దీనిపై పలువురు నెటీజన్‌లు కబీర్ సింగ్ పోస్టర్‌లా ఉందంటూ కామెంట్స్ పెడుతున్నారు. కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను అమిత్ జోషి దర్శకత్వం వహిస్తున్నాడు. మాడోక్ ఫిల్మ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# పోలీస్ ఎన్‌కౌంటర్ కథ

తమిళ అగ్ర దర్శకుడు వెట్రిమారన్ రూపొందించిన 'విడుతలై-1' చిత్రం ఇటీవలే తమిళనాడులో ప్రేక్షకుల ముందుకొచ్చి విమర్శకుల ప్రశంసలందుకుంటున్నది. పీరియాడిక్ పోలీస్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమాను గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ పతాకంపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నెల 15న విడుదలకానుంది ఈ సందర్భంగా శనివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. విచారణ పేరుతో మహిళలను హింసకు గురిచేస్తున్న పోలీసులపై పెరుమాళ్ మాస్టర్ (విజయ్ సేతుపతి) పోరాటం..అతని కోసం పోలీసుల వేట నేపథ్యంలో ట్రైలర్ ఆసక్తిని పంచింది. దర్శకుడు వెట్రిమారన్ రియలిస్టిక్ టేకింగ్ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా మెప్పిస్తుందని నిర్మాత తెలిపారు. ఈ సినిమాలో భవానీ శంకర్, ప్రకాష్‌రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, రాజీవ్ మీనన్, చేతన్ తదితరులు ప్రధాన పాత్రల్ని పోషించారు. ఇళయరాజా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు.






# ఒకే ఇంట్లో విజయ్ , రష్మిక?

కన్నడ సోయగం రష్మిక మందన్న దక్షిణాదితో పాటు హిందీలో కూడా సత్తా చాటుతున్నది. ప్రస్తుతం ఈ భామ చేతిలో పలు భారీ చిత్రాలున్నాయి. ఇటీవల తన జన్మదినోత్సవం సందర్భంగా రష్మిక మందన్న సోషల్‌మీడియాలో అభిమానులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ అభిమాని 'విజయ్ దేవరకొండతో మీరు ప్రేమలో ఉన్నారని తెలిసింది. అంతేకాదు ఇద్దరు కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారట కదా..' అని అడిగారు. దీనిపై రష్మిక మందన్న తనదైన హాస్య చతురతతో స్పందించింది. 'అయ్యో..ఈ విషయం గురించి ఎక్కువగా ఆలోచించకు బాబూ' అంటూ వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. డేటింగ్ రూమర్స్‌పై విజయ్, రష్మిక అనేక ఇంటర్వ్యూల్లో స్పష్టత నిచ్చారు. ఇద్దరం మంచి స్నేహితులమని, తమ మధ్య ఎలాంటి లవ్‌ఎఫైర్ లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'పుష్ప-2' చిత్రంలో నటిస్తుండగా.. విజయ్ దేవరకొండ 'ఖుషి' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.

# అమీషాపై అరెస్ట్ వారెంట్



చెక్ బౌన్స్ కేసులో బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్‌పై రాంచి సివిల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అమీషా పటేల్ నిర్మాణ సంస్థ దేశీ మ్యూజిక్‌లో రాంచీ జిల్లాకు చెందిన అజయ్‌కుమార్ సింగ్ అనే వ్యక్తి పదేళ్ల క్రితం మూడుకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. ఓ సినిమా నిర్మాణంతో పాటు ప్రచారానికి ఈ డబ్బుల్ని వినియోగించాలని ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. అయితే సినిమా మధ్యలోనే ఆగి పోయింది. దీంతో అజయ్‌కుమార్ డబ్బు వాపస్ ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో అమీషాపటేల్ ఇచ్చిన రెండు చెక్స్ బౌన్స్ కావడంతో అజయ్‌కుమార్ సింగ్ కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అమీషా పటేల్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తెలుగులో 'బద్రి' 'నాని' చిత్రాలతో అమీషా గుర్తింపు పొందింది.

# సల్మాన్ మూవీ ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

దశాబ్దాలుగా బాలీవుడ్ ఇండస్ట్రీని రారాజులా ఏలుతున్న సల్మాన్‌ను గత రెండేళ్లుగా వరుస ఫ్లాపులు ఇబ్బంది పెడుతున్నాయి. నిజానికి గతేడాది సల్మాన్ నుండి ఒక్క సినిమా కూడా రాలేదు. ఆ ముందటి ఏడాది రెండు సినిమాలు విడుదల కాగా.. రెండూ నిర్మాతలకు తేరుకోని నష్టాల్ని మిగిల్చాయి. దాంతో సల్మాన్ కొంచెం గ్యాప్ తీసుకుని రెండు సినిమాలతో అభిమానులలో ఉత్సాహం నింపడానికి రెడీ అయ్యాడు. సల్మాన్ ప్రస్తుతం రెండు సినిమాలు సెట్స్‌మీద ఉంచాడు. అందులో 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' ఒకటి. ఈద్ సందర్భంగా ఏప్రిల్ 4న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, పాటలకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ డేట్‌ను ప్రకటించారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వెంకటేశ్ కీలకపాత్ర పోషించనుం డటంతో ఈ సినిమాపై ఇక్కడ కూడా మంచి హైపే ఉంది. ఫర్హాద్ సమ్‌జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. టాలీవుడ్ అగ్ర నటుడు వెంకటేష్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వీరమ్‌కు రీమేక్‌గా తెరకెక్కుతుంది. తెలుగులో వీరుడొక్కడే పేరుతో డబ్బింగ్ అయింది. సల్మాన్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. జగపతిబాబు కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు దేవి ప్రసాద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నుడు.

# పులి అడుగులు వెనక్కి వేసిందంటే..

అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన 'పుష్ప' చిత్రం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో అల్లు అర్జున్ పాన్ ఇండియా హీరోగా అవతరించారు. దీంతో సీక్వెల్‌గా వస్తున్న 'పుష్ప-2' (ది రూల్) చిత్రంపై భారీ అంచనాలేర్పడ్డాయి. నేడు అల్లు అర్జున్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 'హంట్ ఫర్ పుష్ప' పేరుతో కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తిరుపతి జైలు నుంచి తప్పించుకున్న పుష్ప కోసం పోలీసుల వేట, అడవిలో బుల్లెట్ గాయాలతో పుష్ప దుస్తులు కనిపించడం, పుష్పకు మద్దతుగా ప్రజలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారడం వంటి సంఘటనలతో కాన్సెప్ట్ వీడియో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. 'అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కు వేసాయంటే పులి వచ్చింది అని అర్థం. అదే పులి రెండు అడుగులు వెనక్కు వేసిందంటే పుష్ప వచ్చుండాడు' అంటూ పుష్ప పలికే డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. 'పుష్ప' చిత్రంలో ఎర్రచందనం స్మగ్లర్స్ సిండికేట్ నాయకుడిగా ఎదిగిన పుష్ప..రెండో భాగంలో ప్రజల్ని ఆదుకునే రాబిన్‌హుడ్ తరహా పాత్రలో కనిపించడం ఆసక్తిని పెంచుతున్నది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మిరేస్లో క్యూబా బ్రోకెజ్, సంగీతం: దేవీశ్రీప్రసాద్, పాటలు: చంద్రబోస్, సీఈఓ: చెర్రీ, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుకుమార్.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038